# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

03.12.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 157 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




## గద్వాల ఎస్సీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

15 మంది విద్యార్థులకు అస్వస్థత

.. వివరాలు 2లో



## పవన్‌జీ క్షమాపణలు చెప్పండి

లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్

03

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

నేడు ప్రధానిని ఆహ్వానించనున్న సీఎం రేవంత్


వివిధ రాష్ట్రాల బాధ్యతలు మంత్రులకు అప్పగింత

02

## ఈయేడు తీవ్ర చలి

ఈ శీతాకాలంలో దేశంలోని పలు ప్రాంతాలు మరింత చలితో వణికిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని భారత వాతావరణ విభాగం ఐఎండి వెల్లడించింది.

02






# మంచోళ్లు సర్పంచులుగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి

రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి



### మంత్రులతో కలిసి పనిచేసే వారినే ఆదరించండి

### రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి

### రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం

### ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

### తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ పేరుతో ఎర్త్ వర్సిటీ

### కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి సీఎం రేవంత్ శంకుస్థాపన

**కొత్తగూడెం, డిసెంబర్ 2:** ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వంచలోనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు.

మిగతా 2 లో

## నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

సోనియా, రాహుల్‌కు మనమంతా ఉన్నాం

అభివృద్ధి,సంక్షేమంతో ముందుకెళ్తున్నాం

టీపీసీసీ సమావేశంలో సీఎం రేవంత్ కీలక ప్రసంగం

02

## త్వరితగతిన గ్లోబల్ సమ్మిట్ వేదిక పనులు

3 షిఫ్టుల్లో పనులు చేయండి

అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు

వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

02




తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్దాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

## ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరు మార్పు

సేవాతీర్థ్‌గా మారుస్తూ కేంద్రం ఉత్తర్వులు

రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు

4

## రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు

04



## జైలులో ఇమ్రాన్ క్షేమం

ప్రభుత్వ అనుమతితో జైలును సందర్శించిన సోదరి

.. వివరాలు 4లో

## హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ పోరుబాట

- 8 బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన
- నేటి నుంచి రెండ్రోజులు బృందాల పర్యటన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

03



గ్రేటర్ పరిధిలోని రూ.5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు.




## ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

8న వందేమాతరం.. 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ

4

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై విపక్షాల రగడ

- ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదని మండిపడ్డ విపక్షం
- దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్
- అవసరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా



పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది.

4



# గద్వాల ఎస్సీ హాస్టల్‌లో ఫుడ్‌పాయిజన్

## 15 మంది విద్యార్థులకు అస్వస్థత

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 2:** గద్వాల పట్టణంలోని ఎస్సీ విద్యార్థుల వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం అల్పాహారంగా ఇచ్చిన ఉప్మా తిన్న తర్వాత సుమారు 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. వెంటనే వారిని గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, ఒక విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సాక్షుల ప్రకారం.. ఉదయం వంటశాలలో తయారైన ఉప్మాలో పురుగులు ఉన్నాయని కొందరు విద్యార్థులు గమనించినప్పటికీ, వార్డెన్ దానిని పెద్దగా పట్టించుకోలేదని వారు చెబుతున్నారు. అనంతరం విద్యార్థులు అరటిపళ్లు, బిస్కెట్లు తీసుకుని పాఠశాలకు వెళ్లిన కొద్ది సేపటికే వాంతులు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. విషయం తెలిసిన వెంటనే విద్యా శాఖ అధికారులు వసతిగృహాన్ని సందర్శించి, ఆహార నమూనాలను సేకరించారు. వంటశాల పరిశుభ్రత, నీటి నాణ్యతపై కూడా విచారణ జరుగుతోంది. జిల్లా అధికారులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ, నిర్లక్ష్యం కారణంగా ఉంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని తెలిపారు. ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్‌లో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై క్రమం తప్పకుండా తనిఖీలు జరపాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు.

# దేశంలో 811 మందికి ఒక వైద్యుడు

## రాజ్యసభకు తెలిపిన నడ్డా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** దేశంలో వైద్యులు-జనాభానిష్పత్తి 1:811 అని కేంద్రం పార్లమెంటుకు మంగళవారం తెలిపింది. సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్యమంత్రి రాజ్యసభలో సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. అల్లోపతి మరియు ఆయుష్ ( ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యం,యునాని, సిద్ధ మరియు హోమియోపతి)ల్లో 80శాతం నమోదిత వైద్యులు అందుబాటులో ఉన్నారని ఊహిస్తే, దేశంలో వైద్యులు-జనాభా నిష్పత్తి 1:811గా అంచనా వేయబడిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలో 13,88,185 మంది నమోదిత అల్లోపతి వైద్యులు ఉన్నారని, ఆయుష్ వైద్య విధానంలో 7,51,768మంది రిజిస్టర్డ్ ప్రాక్టిషనర్లు ఉన్నారని కేంద్ర ఆరోగ్యమంత్రి జె.పి.నడ్డా తెలిపారు.దేశంలో మెడికల్ కాలేజీలు, అండర్ గ్రాడ్యుయేట్ (యుజి), పిజి వైద్య సీట్లు గణనీయంగా పెరిగాయని అన్నారు. 2014 నుండి మెడికల్ కాలేజీల సంఖ్య 387 నుండి 818కి, యుజి సీట్లు 51,348 నుండి 1,28,875కి, పిజిసీట్లు 31,185 నుండి 82,059కి పెరిగాయని అన్నారు.

# ఈయేడు తీవ్ర చలి

## హెచ్చరించిన భారత వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 2:** ఈ శీతాకాలంలో దేశంలోని పలు ప్రాంతాలు మరింత చలితో వణికిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. 'చలిగాలి రోజులు' సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయాన్ని భారత వాతావరణ విభాగం ఐఎండి వెల్లడించింది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, తూర్పు యూపీ, ఉత్తర మధ్యప్రదేశ్, పడమటి మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్‌లలో ఈ ప్రభావం ఎక్కువ ఉండనున్నదని తెలిపింది. చలి గాలుల నిర్వచనాన్ని కూడా ఐఎండీ స్పష్టం చేసింది. మైదాన ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రత 10 డిగ్రీలు లేదా అంతకంటే తక్కువ, కొండ ప్రాంతాల్లో 0 డిగ్రీలు లేదా అంతకంటే తక్కువగా ఉంటే దానిని చలిగాలి రోజుగా పరిగణిస్తారు. అలాగే సాధారణ కనిష్ట ఉష్ణోగ్రత కంటే 4.5 నుంచి 6.4 డిగ్రీలు తగ్గినా అదే కోవలోకి వస్తుంది. డిసెంబర్-ఫిబ్రవరి మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు దేశంలోని కేంద్ర, సమీప ద్వీపకల్ప, వాయువ్య ప్రాంతాల్లో సాధారణం నుంచి తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం కొద్దిగా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నది. ప్రస్తుత సంవత్సరం లా నినా ప్రభావంలో ఉండడం కూడా చలిగాలుల పెరుగుదలకు కారణమవుతుందని వివరించారు. చలి తీవ్రత పెరుగుదల హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలని వైద్య, ఆరోగ్య నిపుణులు ప్రజలకు సూచిస్తున్నారు. మరీముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, మహిళలు ఉదయం, రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

## నేడు ప్రధానిని ఆహ్వానించనున్న సీఎం రేవంత్

## వివిధ రాష్ట్రాల బాధ్యతలు మంత్రులకు అప్పగింత

**హైదరాబాద్, డిసెంబర్ 2:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ప్రధానమంత్రి మోదీ సహా అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఢిల్లీ వెళ్తోన్న సీఎం రేవంత్‌రెడ్డి.. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. 'తెలంగాణ రైజింగ్-2025' సదస్సుకు రావాలని ప్రధానిని ఆహ్వానించనున్నారు. అనంతరం పలువురు కేంద్రమంత్రులనూ సదస్సుకు ఆహ్వానిచానున్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే సహా ఇతర కేంద్రమంత్రులను ఆహ్వానించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు పలువురు మంత్రులు గురువారం వివిధ రాష్ట్రాలకు వెళ్లి సీఎంలను ఆహ్వానించనున్నారు. రాష్ట్ర ఎంపీల బృందం.. ఢిల్లీ సీఎం, కేంద్రమంత్రులు, గవర్నర్లను ఆహ్వానించనుంది. ఈ మేరకు మంత్రులకు ఆహ్వాన బాధ్యతలను అప్పగించారు. ఇందులో భాగంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి - జమ్ముకశ్మీర్, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్లి సిఎంలను ఆహ్వానిస్తారు. దామెదర్ రాజనర్సింహ - పంజాబ్, హరియాణాలకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి - ఆంధ్రప్రదేశ్ శ్రీధర్‌బాబు - కర్ణాటక, తమిళనాడు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి - ఉత్తర్‌ప్రదేశ్, పొన్నం ప్రభాకర్ - రాజస్థాన్‌కొండా సురేఖ - ఛత్తీస్‌గఢ్, సీతక్క - పశ్చిమ బెంగాల్, తుమ్మల నాగేశ్వరరావు - మధ్యప్రదేశ్, జూపల్లి కృష్ణారావు - అస్సాం, వివేక్ - బిహార్, వాకిటి శ్రీహరి - ఒడిశా, అడ్లూరి లక్ష్మణ్ - హిమాచల్‌ప్రదేశ్, మహ్మద్ అజారుద్దీన్ -మహారాష్ట్ర సీఎంను ఆహ్వానించనున్నారు.

# మంచోళ్లు సర్పంచులుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి



ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని అన్నారు. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్‌కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60ఏండ్లు ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా.. ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం, రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎంపిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

- సోనియా, రాహుల్‌కు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- టీపీసీసీ సమావేశంలో సీఎం




**హైదరాబాద్, డిసెంబర్ 2:** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు.

### ఉస్మానియాను ప్రపంచస్థాయిలో నిలబెడతాం

డిసెంబర్ 7న ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని సీఎం చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచ స్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు.

### ఓఆర్ఆర్ బయటకు పరిశ్రమలు..

కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమలను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

### బీఆర్‌ఎస్‌పై ఫైర్..

అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్‌ఎస్‌పై రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు.

### డీసీసీలకు వార్నింగ్..

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# త్వరితగతిన గ్లోబల్ సమ్మిట్ వేదిక పనులు

## అవసరమైతే 3 షిఫ్టుల్లో పనులు చేయండి

## అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు

## వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



**హైదరాబాద్,డిసెంబర్ 2:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదిక వద్ద పనులు చురుకుగా సాగాలని, అవసరమైతే 3 షిఫ్టుల్లో పనులు చేపట్టి పూర్తి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. . మరికొద్ది రోజుల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా.. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ఈ సమ్మిట్ ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి డి.శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న ఈ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్షించారు. పలు దేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, అతిథులు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు. పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమ్మిట్ వేదిక వద్ద నుంచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి.. 6వ తేదీన డ్రై రన్ కండక్ట్ చేయాలని ఉన్నతాధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి భారీగా ప్రతినిధులు హైదరాబాద్ తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా.. ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. అలాగే భద్రతను సైతం కట్టుదిట్టం చేస్తుంది. అందుకోసం డీజీపీ శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే.

# మూగ బాలుడిపై వీధికుక్కల దాడి

## తీవ్ర గాయాలతో నీలోఫర్‌కు తరలింపు

**హైదరాబాద్,డిసెంబర్ 2:** హైదరాబాద్‌లోని హయత్‌నగర్ శివగంగ కాలనీలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఏడేండ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. సుమారు 10 నుంచి 20 కుక్కలు ఎగబడటంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. శునకాల దాడిలో అతని చెవి ఊడిపోవడంతో పాటు తల, నడుము, వీపు భాగాల్లో తీవ్రగాయాలయ్యాయి. ప్రకాశం జిల్లాకు చెందిన తిరుపతిరావు, చంద్రకళ దంపతులు మూడేండ్లుగా శివగంగ కాలనీలో కిరాయికి ఉంటున్నారు. వారి కుమారుడు ప్రేమ్‌చంద్ పుట్టుకతో మూగవాడు. మంగళవారం ఉదయం తండ్రి మేస్త్రీ పనికి వెళ్లగా, తల్లి ఇంట్లో నీళ్లు పడుతున్నది. ఈ క్రమంలో ఇంటి బయట ఆడుకుంటున్న ప్రేమ్‌చంద్‌పై ఒక్కసారిగా కుక్కలు దాడి చేశాయి. గమనించిన స్థానికులు వాటిని తరిమేసి బాలుడిని రక్షించారు. అనంతరం అతడిని నల్లకుంట ఫీవర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి నిలోఫర్‌కు పంపడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. కాగా, నగరంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని,



జీహెచ్‌ఎంసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ పోరుబాట

- ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన
- నేటి నుంచి రెండ్రోజులు ఎనిమిది బృందాల పర్యటన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 2:** గ్రేటర్ పరిధిలోని రూ. 5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి. డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా..క్లస్టర్-1లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు. క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్-3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు. క్లస్టర్-5లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు. క్లస్టర్-6లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు. క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పటోళ్ల కార్తిక్ రెడ్డి.. కాటేదాన్, హయత్‌నగర్‌లో పర్యటిస్తారు. క్లస్టర్-8లో మాజీ మంత్రి మహ్మూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎండీ సలీం, చందులాల్‌తో కూడిన బృందం బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తారు.



## అయ్యా నా భార్యను గెలపించండి

### ఓ వ్యక్తి కన్నీటితో భార్య కోసం ప్రచారం

**సిద్దిపేట, డిసెంబర్ 2:** ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ఎలాగైనా తన భార్యను సర్పంచ్‌గా గెలిపించాలని ఓ వ్యక్తి ఇల్లిల్లు తిరుగతూ ప్రచారం చేపట్టాడు. ఎలాగైనా గెలిపిస్తే గ్రామానికి సేవ చేస్తానంటూ ఆ వ్యక్తి కంటతడి పెట్టుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో జరిగింది. నాగుల ప్రశాంత్ అనే వ్యక్తి గత సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. రెండో విడత నామినేషన్లకు మంగళవారం చివరి రోజు కావడంతో భార్యతో నామినేషన్ వేయించాడు. గత ఎన్నికల్లో తాను ఓడిపోయాయని.. ఈసారి తన భార్య నాగుల స్రవంతిని గెలిపించాలని వేడుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. ఈసారి తనను సర్పంచ్‌గా గెలిపించాలని స్రవంతి ఓటర్లను కోరారు. మహిళకు రిజర్వ్ కావడంతో అతను తన భర్యను బరిలోకి దింపాడు. గతంలోనే తాను ఉన్నదంతా ఖర్చు పెట్టానని అన్నాడు. అందువల్ల ఈసారి గెలిపించాలని వేడుకున్నాడు.

## మరింత దిగజారిన రూపాయి మారకం

### రూ.90వద్ద కనిష్టాకి పడిపోయిన తీరు

### నష్టాల బాటలో సాగిన సూచీలు



**న్యూఢిల్లీ,డిసెంబర్ 2:** రూపాయి విలువ మరింతగా దిగజారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ రూ. 90 వద్ద రికార్డు కనిష్టానికి పడిపోవడం మదుపర్లను కలవరపెట్టింది. దీంతో సూచీలకు వరుసగా రెండో రోజు కూడా నష్టాలు తప్పలేదు. రోజంతా సూచీలు నష్టాల బాటలోనే సాగాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ. 1, 171 కోట్ల విలువైన షేర్లను అమ్మేయడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. అలాగే ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉండదనే అంచనాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం సూచీలను వెనక్కి లాగాయి. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి..గత సెషన్ ముగింపు (85, 6416)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. నెగిటివ్ వార్తల కారణంగా చివర్లో అమ్మకాలు పెరగడంతో సెన్సెక్స్ భారీగా నష్టపోయింది. చివరకు సెన్సెక్స్ 503 పాయింట్ల నష్టంతో 85, 138 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 143 పాయింట్ల నష్టంతో 26, 032 వద్ద స్థిరపడింది. ÷న్సెక్స్‌లో ఆసియన్ పెయింట్స్, హిటాచీ ఎనర్జీ, మదర్సన్, వోడాఫోన్ ఐడియా, ÷-లగెన్‌మార్క్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఇండియన్ బ్యాంక్, నవుమా హెల్త్‌కేర్, ఎన్‌బీసీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అదానీ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 132 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 407 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.



## అస్సాం ముఖ్యమంత్రితో తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం భేటీ

**గువాహటి, డిసెంబర్ 2:** ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ), హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏడు రోజుల మీడియా ఎక్స్‌పోజర్ టూర్‌లో అస్సాంను సందర్శిస్తున్న తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం మంగళవారం అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మను కలిసి పరస్పర చర్చలు నిర్వహించింది. భేటీ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలోని పాలన, అభివృద్ధి, సామాజిక-ఆర్థిక పరిస్థితులపై విస్తృతంగా వివరణ ఇచ్చారు. గతంలో తీవ్రవాద కార్యకలాపాల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీ, గత దశాబ్దం కాలంగా అస్సాం పూర్తిగా శాంతిని సాధించిందని, ఈ కాలంలో సుమారు 8,000 మంది మాజీ ఉగ్రవాదులు ప్రధాన ధారలోకి వచ్చారని తెలిపారు. దీని వల్ల గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో హింసాత్మక ఘటనలు గణనీయంగా తగ్గాయని చెప్పారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ అస్సాం ప్రస్తుతం దేశంలోని అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న రాష్ట్రాలలో ఒకటిగా నిలుస్తోందని తెలిపారు. ఎరువుల తయారీ యూనిట్లు, ఎథనాల్ ప్లాంట్లు, రాబోయే సెమీకండక్టర్ తయారీ యూనిట్ వంటి ముఖ్య ప్రాజెక్టులతో ₹4%-%5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షితమవుతున్నాయని వివరించారు. గత ఏడాది 36% మూలధన పెట్టుబడి వృద్ధి రాష్ట్ర అభివృద్ధి వేగాన్ని సూచిస్తోందని చెప్పారు. గత ఐదేళ్లలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను యువతకు అందించినట్టు తెలిపారు. ఆరోగ్య రంగంపై మాట్లాడుతూరాష్ట్ర బడ్జెట్‌లో 6% ను ఆరోగ్యానికి కేటాయించారని, "ఒక్కో జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజీ" లక్ష్యంతో 15 మెడికల్ కాలేజీలు పూర్తి కాగా, 10 నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో భారతదేశపు తొలి ప్రోటాన్-బీమ్ థెరపీ యంత్రం ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. టాటా ట్రస్ట్‌తో భాగస్వామ్యంగా 17 క్యాన్సర్ ఆసుపత్రులు కూడా నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. మహిళల భద్రతపై ప్రశ్నలకు స్పందిస్తూ ముఖ్యమంత్రిపెద్దలు చదువులో అమ్మాయిల చేరిక పెంపు, టీ ట్రైబ్స్‌లో గర్భిణీ స్త్రీలకు పోషణ సహాయం, పలు స్కాలర్‌షిప్‌లు వంటి చర్యల ద్వారా మహిళా సంక్షేమం బలోపేతం అవుతోందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు సుమారు 30,000 నుంచి గత మూడు సంవత్సరాల్లో 5,173 కు తగ్గాయి అని వివరించారు. ముఖ్యమంత్రి, తెలంగాణ మీడియా బృందాన్ని వచ్చే రోజుల్లో అస్సాం సంస్కృతి, సంప్రదాయాలు, అభివృద్ధి ప్రయాణాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవాలని కోరారు.

## పవన్‌జీ క్షమాపణలు చెప్పండి

### లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్

### సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక



**హైదరాబాద్, డిసెంబర్ 2:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## రేవంత్ సభ అట్టర్ ఫ్లాప్

### లిఫ్టుకు రెండుసార్లు శంకుస్థాపన చేస్తారా

### మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 2:** సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాల మొదటి సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్, నారాయణ్ పేట లిఫ్ట్‌కు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శంకుస్థాపన చేశారు. మక్తల్‌లో పంచాయతీ ఎన్నికల సందర్భంగా మరోసారి సీఎం శంకుస్థాపన చేశారన్నారు. ఒకే ప్రాజెక్టుకు సీఎం రెండు సార్లు శంకుస్థాపన చేస్తారా ? అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. హామీలు అమలు చేయలేదు కనుకే సీఎం సభకు జనాలు రాలేదన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని సీఎం పూర్తి చేయడం లేదు. కమిషన్ల కోసమే కొడంగల్ లిఫ్ట పథకాన్ని ముందుకు తెచ్చారు.. సీఎం, ఆయన సోదరులు కమిషన్ల కక్కుర్తిలో మునిగిపోయారు. కేసీఆర్ ఫార్మా సిటీకి సేకరించిన 14 వేల ఎకరాలను వాడుకుని ఫ్యూచర్ సిటీ అని మభ్యపెడుతున్నారన్నారు. ఎన్నికలప్పుడు ఫార్మా భూములను రైతులకు తిరిగి ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి మాట తప్పారు. ఫ్యూచర్ సిటీని నార్త్ ఇండియా సినీ యాక్టర్లకు అప్పజెబుతున్నారు. రామోజీ ఫిలిం సిటీ ఉండగా ఇంకా వేరే ఫిలిం సిటీలు ఎందుకు? అని ప్రశ్నించారు. కేసీఆర్ కృషి వల్లే కోకాపేటలో ఎకరాకు రూ. 150 కోట్ల ధర పలుకుతోంది. కేసీఆర్ వేసిన వెంచర్లలో ఎ÷-లాట్లు అమ్ముకుని రేవంత్ బతుకుతున్నాడు. రేవంత్‌కు దమ్ముంటే ఫ్యూచర్ సిటీలో వెంచర్ వేసి కోకాపేట రేటు తెప్పించగలరా ? అని పట్నం నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.

# పవన్ కల్యాణ్ నరదిష్టి వ్యాఖ్యలు దుర్మార్గం

### పదిరోజులైనా మన మంత్రులకు సోయిలేదు

### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్





**హైదరాబాద్,డిసెంబర్ 2:** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'నర దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణలో రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రతిపక్ష నేతలతో పాటు కాంగ్రెస్ మంత్రులు మూకుమ్మడిగా దాడికి దిగారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పది రోజుల తర్వాత స్పందించిన మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మంత్రులు స్పృహలో లేరని విమర్శించారు. కొందరు వాటర్‌లో నీళ్లు కలుపుకుని స్పృహ కోల్పోతున్నారని ఎద్దేవా చేశారు. మరికొందరు కమిషన్లు పంచుకునే పనిలో బిజీగా ఉన్నారని అన్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పది రోజులకు స్పందించడం హాస్యాస్పదమని జగదీశ్ రెడ్డి అన్నారు. ఒక ప్రాంతం, ఒక మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే వాటిని ఉపసంహరించుకోవాలని సూచించారు. ఉద్యమ సమయంలో తామెప్పుడూ ప్రాంతాలను దూషించలేదని తెలిపారు. అన్నదమ్ములుగా విడిపోయి వేర్వేరుగా కలిసి బతుకుదామని కేసీఆర్ ఆనాడే చెప్పారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కేసీఆర్ నీడలో హైదరాబాద్‌లో ప్రశాంతంగా ఉన్నామని ఏపీ ప్రజలే చెప్పారని గుర్తుచేశారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే మంచిదని హితవు పలికారు. పవన్ కల్యాణ్ సినిమాలను ఆపుతామని ఇక్కడి మంత్రి కామెడీగా మాట్లాడుతున్నారని కోమటిరెడ్డిని ఉద్దేశించి జగదీశ్ రెడ్డి విమర్శించారు. వాస్తవానికి అభిమానం వేరు.. రాజకీయం వేరు అని చెప్పారు. తమ అభిమాన హీరోగా ఎవరి సినిమాలనైనా ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. పది రోజుల తర్వాత కాంగ్రెస్ మంత్రులు స్పందించిన తీరు ఇద్దరిలో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినట్టుందని విమర్శించారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడుతూ.. పవన్ రాజకీయ ప్రయాణాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒంటరిగా గెలవలేని వ్యక్తి పవన్ కల్యాణ్. సొంతగా ఎన్నికల్లో గెలవలేక, కమ్మ, కాపు సామాజిక వర్గాలను ఏకం చేసి సినిమాలో లాగా సమయానికి చంద్రబాబు వచ్చి కాపాడితే గెలిచి ఉప ముఖ్యమంత్రి అయ్యావు. అసలు తెలంగాణ మీద నీకెందుకు అంత ఏడుపు? తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నావా? అంటూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా పవన్ వ్యాఖ్యలు ఉన్నాయని, వాటిని బీఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ వివాదంపై పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

నేటి సాక్షి
కరీంనగర్
బుధవారం 03 డిసెంబర్ 2025



సంపాదకీయం

# పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం!

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం.. ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయాలి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే.. రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా? చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉన్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది. అయితే చర్చల కోసం సక్రమమైన పద్ధతిలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనంత కాలం రచ్చ సాగుతూనే ఉంటుంది.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

- ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదని మండిపడ్డ విపక్షం
- దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్
- అవసరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా





**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది. సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. మరో ఎంపిప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. సంచార్ సాథీ యాప్‌పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికామ్ కూడా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా కీలక ప్రకటన చేశారు. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తమ మొబైల్ నుంచి సంచార్ సాథీ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పారు. ఆ యాప్ తప్పనిసరి కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే కంపెనీలకు ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. కచ్చితంగా స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ సంబంధిత సంచార్ సాథీ యాప్‌ను ప్రీ–ఇన్‌స్టాల్ చేసి ఉంచాలని పేర్కొన్నది. ఆ ఆదేశాలను విపక్షాలు తప్పుపడుతున్నాయి. సంచార్ సాథీ యాప్ వల్ల గోపత్యకు భంగం కలిగే అవకాశాలు ఉన్నట్లు విమర్శలు చెబుతున్నారు. భారత్‌లో విక్రయించే అన్ని మొబైళ్లలో ప్రభుత్వం రూపొందించిన సైబర్ సెక్యూరిటీ యాప్ సంచార్ సాథీని డిఫాల్ట్‌గా అందించాలని కేంద్రం మొబైల్ తయారీ సంస్థలను ఆదేశించింది. దీనిపై సోమవారం రాత్రి పీఐబీ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఈ ఆదేశాల అమలుకు 90 రోజుల గడువు ఇచ్చిన కేంద్రం.. దానికి సంబంధించి 120 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్రం వెనక్కి తగ్గింది. ఇది తప్పనిసరి కాదని వెల్లడించింది. ఆ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పింది. అయితే దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ దుయ్యబట్టారు. ఫోన్లపై నిఘానో, సంచార్ సాథీ యాప్ విషయమో కాదు.. అన్ని అంశాల్లో వారి వైఖరి అలాగే ఉందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది పెగాసస్ ప్లస్‌ప్లస్. బిగ్ బ్రదర్ మన ఫోన్‌ను, మొత్తం మ ఓన ప్రైవేటు జీవితాన్ని స్వాధీనం చేసుకుంటాడని కాం ఓగ్రెస్ నేత కార్తి చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే విపక్షాలు పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం సృష్టించొద్దని, అన్ని అంశాలపైనా చర్చించేందుకు సిద్ధమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆ విమర్శలను తోసిపుచ్చారు. కమ్యూ ఓనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. ఆ యాప్‌ను వాడాలనుకోకపోతే.. మొబైల్ ఫోన్ వినియోగదారులు దానిని తొలగించే ఆప్షన్ ఉందని వెల్లడించారు. మీరు దానిని కొనసాగించాలని అనుకుంటే.. మీ ఫోన్‌లో ఉంచుకోవచ్చు. డిలీట్ చేయాలనుకుంటే చేసేయొచ్చు. మీరు ఫోన్ కొనుగోలు చేసినప్పుడు ఎన్నో యాప్‌లు ముందుగానే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి. అవి వద్దనుకుంటే తొలగించుకుంటాం కదా. ఇది యూజర్ల రక్షణకు సంబంధించిన అంశం. ఇందులో తప్పనిసరి ఏమీ లేదు. మీరు రిజిస్టర్ కాకపోతే.. అది అచేతనంగా ఉండిపోతుంది. డిలీట్ చేసుకోవచ్చు. అయితే మోసం నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఒక యాప్ ఉందని ప్రతిఒక్కరికీ తెలియదు. కాబట్టి ఆ సమాచారాన్ని వెల్లడి చేయడం ప్రభుత్వ బాధ్యత' అని మంత్రి వెల్లడించారు. ఫోన్ తయారీదారులకు ఆదేశాలు జారీ చేయడం వెనకగల కారణం ఇదేనన్న ఉద్దేశంలో సమాధానం ఇచ్చారు.

# జైలులో ఇమ్రాన్ ఖాన్ క్షేమం

**ప్రభుత్వ అనుమతితో జైలును సందర్శించిన సోదరి**



**లాహోర్, డిసెంబర్ 2:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతిచెందారంటూ వచ్చిన వదంతులకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన జైల్లో సురక్షితంగానే ఉన్నారని సోదరి ఉజ్మా ఖానుమ్ తెలిపారు. అయితే, మానసికంగా వేధిస్తున్నట్లు ఆరోపించారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించా లంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. దీంతో ఉజ్మాతో పాటు ఓ లాయర్ ఆయన్ని కలిసేందుకు జైలు అధికారులు మంగళవారం అనుమతించారు. కొన్నిరోజులుగా ఇమ్రాన్ మరణించారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వదంతులు వ్యాపించిన విషయం తెలిసిందే. వీటన్నింటినీ అక్కడి ప్రభుత్వం ఖండించింది. అయినప్పటికీ.. ఆయన్ని చూపించాలని, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు వెల్లడించాలని మద్దతుదారులు డిమాండ్ చేశారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని కుటుంబ సభ్యులు కోరారు. అందుకు జైలు అధికారులు మంగళవారం వరకూ నిరాకరిస్తూ వచ్చారు. దీంతో ఇమ్రాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఇమ్రాన్‌ను కలిసేందుకు అధికారులు అనుమతించారు.

# ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

**8న వందేమాతరం.. 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ**

**స్పీకర్ సమక్షంలో అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, విపక్షాల మధ్య అవగాహన కుదిరింది. ఆ ప్రకారం డిసెంబర్ 8న వందేమాతరం పై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరుగనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. 'లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దానిపై డిసెంబర్ 8 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి చర్చ జరపాలని సమావేశం నిర్ణయించింది. అలాగే డిసెంబర్ 9 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై చర్చ మొదలవుతుంది' అని కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. కాగా, అఖిలపక్ష సమావేశానంతరం మీడియాతో కాంగ్రెస్ విప్ కె.సురేష్ మాట్లాడుతూ, ఎస్ఆర్ఐ అంశంపై చర్చించాలని విపక్షాలు కోరాయని, ఎస్ఐఆర్‌ను కూడా జతచేసి ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు సమావేశం నిర్ణయించిందని తెలిపారు. సభలో 10 గంటల చొప్పున రెండు డిబేట్లకు సమయం కేటాయించారని, అవసరమైతే సమయం మరింత పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు.

# 50 రోజుల్లో 2వేల మంత్రాల పఠనం

**కాశీ కుర్రాడు వేదమూర్తికి మోడీ ప్రశంసలు**




**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** 19 ఏళ్ల పండితుడు వేదమూర్తి దేవావ్రత్ మహేశ్ రేఖేపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. దండక్రామ పారాయాణాన్ని పూర్తి చేసిన క్రమంలో ఆ కుర్రాడిని ప్రధాని మెచ్చుకున్నారు. శుక్ల యజుర్వేదంలోని మధ్యాంధినిలో ఉన్న సుమారు 2000 మంత్రాలను ఆ యువకుడు పారాయణం చేశారు. వరుసగా 50 రోజుల్లో ఆ మంత్రాలను అతను వల్లించాడు. ఇదో గొప్ప ఘనత అని ప్రధాని మోదీ తన ప్రశంసలో పేర్కొన్నారు. రాబోయే తరాలు ఈ అద్భుత ఘనతను గుర్తుంచుకుంటాయని అన్నారు. భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఆ కుర్రాడు సాధించిన ఘనతను గర్విస్తారన్నారు. ఎటువంటి అవరోధాలు లేకుండా శుక్ల యుజుర్వేదంలోని 2 వేల మంత్రాలను ఆ యువకుడు పఠించినట్లు చెప్పారు. కాశీ నియోజకవర్గానికి చెందిన ఆ కుర్రాడు ఆ పవిత్ర పట్టణంలో అసాధారణ ఫీట్‌ను సాధించడం పట్ల సంతోషంగా ఉందని ప్రధాని అన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో మోదీ మెసేజ్ చేశారు. ఆ కుర్రాడికి సపోర్టు ఇచ్చిన కుటుంబసభ్యులకు, పండితులుకు, సంస్థలకు ప్రధాని థ్యాంక్స్ తెలిపారు. మరో వైపు హర్యానాలోని జాజర్‌లో ఉన్న సిద్ధ బాబా పాల్‌నాథ్ ఆశ్రమాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. ప్రాణ ప్రతిష్ట, ఆత్మ భండార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సనాతన సంస్కృతి, మానవ పరిణామ క్రమంలో దాని ప్రభావాన్ని ఆయన తన ప్రసంగంలో తెలిపారు.

# రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

**అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు**




**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** రోహింగ్యా శరణార్థులను వెనకేసుకుని వచ్చేలా పిటిషన్ దాఖలు చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. రోహింగ్యాల అదృశ్యంపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టుకీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి.. న్యాయస్థానం అసాధారణ రక్షణలు కల్పించాలా అని ప్రశ్నించింది. రోహింగ్యాలు అదృశ్యమవుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా 'వారికి రెడ్‌కార్పెట్ వేసి.. ఆహ్వానించాలని మీరు కోరుకుంటున్నారా' అని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించింది. రోహింగ్యాలు సొరంగ మార్గాల ద్వారా భారత్‌లోకి వచ్చి.. ఆహారం, ఆశ్రయం వంటి హక్కులను డిమాండ్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. 'ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు ఉంది. చొరబాటుదారులు చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే.. వారిని ఇక్కడ ఉంచాల్సిన బాధ్యత మనకు ఉందా?' అని వ్యాఖ్యానించింది.

# సేవాతీర్థ్‌గా ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్

**రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 2:** తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్దాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గవర్నర్ల అధికారిక నివాసం రాజ్ భవన్ ను లోక్ భవన్ గా మార్చాలని కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు పశ్చిమబెంగాల్,తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్ భవన్ లను లోక్ భవన్ లుగా మార్చారు. ఇపుడు తెలంగాణ రాజ్ భవన్ పేరు మారింది.









- ‘చిన్న మెట్‌పల్లి’లో రంగని బిల్కు మాయం జేసిన ‘మొరం దొంగలు’
- అట్లనే.. ‘పెద్దగుట్ట’కూ ఎసరు .!
- రోజుకు రూ.3000 ఇచ్చి ఇష్టమొచ్చినంత ‘మొరం’ తీసుకెళ్లొచ్చంట.!
- విలువైన వృక్షసంపద.. బండరాళ్లూ.. తరలిపోతున్నయ్
- ఎలాంటి అనుమతి లేదని ‘మైనింగ్ శాఖ’.. అది మా అటవీ భూమి కాదని ‘ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్’.. మా దృష్టికి రాలేదని ‘రెవెన్యూ శాఖ’ చేతులెత్తేసిన వైనం.
- ‘మట్టి మాఫియా’పై ‘నేటి సాక్షి’ ప్రత్యేక కథనం

# ‘గుట్టను ఖతం’ బట్టిచ్చిండ్రు!



“అటీటని..’సిన్న మెటువెల్లి’ల మొరపు దొంగలు దొరికినంత కాడికి గుట్టల్ని దవ్వుకుంట..పట్నమోల్లకు అమ్ముకుంటూ జేబులు నింపుకుంటుండ్రు.! సర్పంచులు.. ఎంపిటీసీలు పదవులల్ల లేకపోవుడుతోటి..ఇగో గిసుంటి ‘మొరపు దొంగలు’ఆడింది ఆటగా–పాడింది పాటగా తయారైంది.! గీ దొంగలోల్లోగని..నడి రాతిరి నుంచి మబ్బుల ఓళ్లు నిదురలకెల్లి లేవక ముందే జెసిబితోటి తవ్వింది తవ్వినట్టు.. టాక్టర్లు..టిప్పర్లనిండా నింపుకుని అమ్ముకుంటుండ్రు.! ఓల్లకో గనీ రోజుకు మూడువేలిచ్చి ఇట్టమచ్చినంత మొరందీస్కపోతున్నరు.! ఒక్క మొరమే గాదు..బండరాళ్లు..టేకు సెట్లు..యాప సెట్లు..ఇంకా ఇలువైన మంచి మంచి సెట్లను నరికి అమ్ముకుంటున్నరు.ఇదంతా ఆనోటా–ఈనోటా ‘ఇలేకర్ల’ సెవులవద్దది.కట్టగట్టుకుని గుట్టలకాడికివోయిసూత్తె ఏముందిగాడ.? ‘రంగని బిల్కు’ని..అటీటని ‘ఖతం’బట్టిచ్చిండ్రు.! ఇగ ‘పెద్దగుట్ట’ సుట్టూర గూడా ‘పాతం’బెట్టిండ్రు.! ఇంక కొన్నొద్దులైతేగా ‘పెద్దగుట్ట’ను కూడా కండ్లకు గనవడకుండా సేత్తరు గావచ్చు.! గీ..గుట్టల్ని ఎవళ్లు..? గిట్ల తవ్వుతున్నరో..? ఊరిని.. సర్కారుని ఎట్లా ముంచుతున్నరో? జర తెలుసుకుందాం..రాండ్రి ..”!!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



## పల్లెకు పాకిన ‘మట్టి మాఫియా’

జగిత్యాల జిల్లాలో మట్టి, మొరం అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అనుమతులు లేకుండా ప్రభుత్వ,అటవీ భూముల్లో ఈ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా కోరుట్ల మండలం ‘చిన్న మెట్ పల్లి’ గ్రామంలోని ‘రంగని బిల్కు’ గుట్టను పూర్తిగా మాయం చేసి, కల్లెకుంట రూట్‌లోని ‘పెద్ద గుట్ట’ చుట్టూ తవ్వేస్తున్నారు. రోజూ ట్రాక్టర్‌లలో..టిప్పర్లలో మొరం జెసిబితో తవ్వుతూ తీసుకెళ్తున్నారు. ఈ దందాతో ప్రభుత్వానికి రాయల్టీ, రుసుముల ద్వారా లక్షల రూపాయల ఆదాయం కోల్పోతోంది. రియల్ ఎస్టేట్ వెంచర్‌లు, నిర్మాణాలకు డిమాండ్ పెరగడంతో మాఫియా ‘మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్‌ల’ చందంగా సాగుతోంది. పర్యావరణం దెబ్బతినడంతో పాటు విలువైన వృక్ష సంపద.. నాణ్యమైన బండరాళ్ల సంపద కూడా కనుమరుగవుతోంది. అయితే..ఈ ‘మొరపు దొంగల’ వెనుక ఎవరో బలమైన నేతలెవరో ఉన్నట్టు సమాచారం. ఈ రాజకీయ ఒత్తిడి కారణంగా ‘సంబంధిత అధికారులు’ సైతం చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తోంది.!

## అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు

ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో ఎక్కడా తవ్వకాలు చేసిన ఎకరానికి రూ.50 వేలు గనుల శాఖకు, మరో రూ.50 వేలు తపాలా శాఖలో రిజిస్ట్రేషన్ కోసం చెల్లించాలి. విక్రయంపై అదనంగా 2.25 శాతం



పన్ను చెల్లించాలి. అయితే ఇలా చెల్లించకపోవడంతో పలు ప్రాంతాల్లో చేపడుతున్న మొరం తవ్వకాలతో రూ.లక్షల్లో ప్రజాధనం అక్రమార్కుల పరమవుతోంది. బహిరంగ మార్కెట్‌లో ఒక్కో ట్రాక్టర్ మొరం రూ.3వేల వరకు, ఒక్కో టిప్పర్ మొరం రూ.6 వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వానికి పైసా చెల్లించకుండా ఆదాయానికి గండి కొడుతున్నారు. గ్రానైట్, కంకర క్వారీల మాదిరిగానే మొరం తవ్వకాలకు భూగర్భగనుల శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ, భూగర్భ జలాలు, నీటి పారుదల శాఖ, వ్యవసాయ తదితర శాఖల వారు తవ్వకాలకు అనుమతి ఇస్తారు. ఒక్కో క్యూబిక్ మీటర్ మట్టికి రూ.30 రాయల్టీ చెల్లించాలి. అటవీ ప్రాంతాల్లో చెట్లను నరికివేస్తేనే కేసులు పెట్టే అటవీశాఖ అధికారులు ఆ చెట్లను కూడా నరికివేసి మొర్రం గుట్టలను తవ్వేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ భూములు అయిన పట్టా భూములైన నిబంధనలకు లోబడే అనుమతులు పొందాలి. మట్టి, మొరం తవ్వకాలకు అడ్డూ లేదు, అదుపు లేదు. ప్రభుత్వ అభివృద్ధి పనులు, అవసరాల పేరిట అనుమతుల ముసుగులో ఎక్కువ మొత్తంలో తవ్వకాలు చేస్తున్నారు. యథేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండానే గుట్టలు, ప్రభుత్వ భూములు, అటవీ భూములు, చెరువు శిఖాలు తవ్వకాలు చేస్తున్నారు. లారీలు, టిప్పర్‌లు, ట్రాక్టర్‌ల ద్వారా తరలిస్తున్నారు. అవసరమున్న వారికి వేల రూపాయలు తీసుకుంటూ అమ్మకాలు చేస్తున్నారు. ప్రభుత్వానికి ఎలాంటి లీజు, పన్ను చెల్లించకుండానే రియల్‌ఎస్టేట్ వెంచర్‌లకు, ఫ్లాట్లకు ఈ మట్టిని సరఫరా చేస్తున్నారు.

## ప్రభుత్వానికి రోజుకు వేలు, నెలకు లక్షల నష్టం

ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమార్కులు రోజుకు సగటున వంద ట్రాక్టర్‌లలో 285 క్యూబిక్ మీటర్ల మట్టి తరలిపోతుంది. ఈ లెక్కన రోజుకు రూ.8,550 ఆదాయం సర్కారు కోల్పోతుంది. నెలకు రూ.2,56,500, ఆరు నెలలకు రూ.15,39,000 ఆదాయం ప్రభుత్వానికి సమకూరాల్సి ఉండగా ఒక్క రూపాయి రావడంలేదు. ఈ ఒక్క చోట నుంచి ఇంత ఆదాయం కోల్పోతే జిల్లా వ్యాప్తంగా ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు. కొత్తగా ఏర్పాటవుతున్న రియల్ ఎస్టేట్ వెంచర్‌లలో మట్టి వాడకం ఎక్కువగా చేస్తున్నారు. ఒక్కో వెంచర్ 50 నుంచి 100 ఎకరాల పరిధిలో చేస్తుండడం వల్ల రోడ్లు, ఫ్లాట్లకు ఈ మట్టిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఇవేకాకుండా కొత్తగా నిర్మాణం జరిగే రైస్‌మిల్స్, గోడౌన్‌లు, భవనాలకు ఈ మట్టి, మొరం ఎక్కువగా అవసరం ఉండడంతో దీనినే సాకుగా తీసుకుని ఎక్కువ తవ్వకాలు చేస్తున్నారు.

## పర్యావరణ దెబ్బ-వృక్ష సంపద కనుమరుగు

మొరం మాఫియా ఆగడాలు మితిమీరడంతో వనరులు, వృక్ష సంపద కనుమరుగవుతున్నది. చిన్న మెట్ పల్లి ‘పెద్దగుట్ట’కు ఉన్న విలువైన రకరకాల పెద్ద పెద్ద చెట్లను జేసీబీలతో పెకిలించి మరీ మొరం తవ్వకాలు చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోట్లాది రూపాయలను వెచ్చించి హరితహారంలో భాగంగా ఒక పక్క మొక్కలను నాటుతుంటే.. మొరం మాఫియా ధనార్జనే ధ్యేయంగా గుట్టలను, వృక్ష సంపదను నాశనం చేస్తున్నది. ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేయడం వల్ల పర్యవరణం దెబ్బతినడంతో పాటు విలువైన ప్రకృతి సంపద పక్కదారి పడుతోంది. చర్యలు చేపట్టకపోతే విలువైన ప్రకృతి సంపద తరలిపోవడంతో పాటు కొన్నేళ్లలో గుట్టలు కూడా మాయమయ్యే అవకాశం ఉంది.



## అనుమతి నిబంధనలు బేఖాతరు

మట్టి తవ్వకాలు చేపట్టాలన్నా, దాని అవసరమున్నా తొలుత మైనింగ్ శాఖకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వారు ఎన్‌ఓసీ (నిరభ్యంతరం)కి స్థానిక తహసీల్దార్‌కు పంపుతారు. తర్వాత సంయుక్త సర్వే చేస్తారు. అనంతరం తవ్వకాల ప్రణాళిక, పర్యావరణ, సీఎఫ్‌వో, సీఎఫ్ వంటి అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇవన్ని అనుమతులు వచ్చాక తగినంత రుసుము చెల్లిస్తేనే మైనింగ్ అధికారులు తవ్వకాలకు అనుమతులు ఇస్తారు. జిల్లాలో ఇందుకు విరుద్ధంగా సాగుతోంది. ఎవరైనా ఫిర్యాదు చేసినప్పు హడావుడి చూపిస్తున్న అధికారులు ఆ తర్వాత మిన్నకుండిపోవడంతో మొరం దందా చేస్తున్న వారికి వరంగా మారింది. ఈ విషయమై ‘నేటి సాక్షి’ జగిత్యాల అటవీ అధికారి సురేష్ రావును వివరణ కోరగా, అది మా ‘అటవీ భూమి’ కాదు, రెవెన్యూ శాఖను సంప్రదించమని ఉచిత సలహా ఇచ్చి చేతులు దులిపేసుకున్నరు. వెంటనే రెవెన్యూ శాఖను సంప్రదించి తహసీల్దార్ కృష్ణచైతన్యను వివరణ కోరగా, ఔనా! నిజమా? మాకు తెలీదు! ఇప్పుడు వెహికిల్స్ నడుస్తున్నాయా? మా మనుషులను పంపించమంటారా? అంటూ పెద్దగా పట్టింపు లేకుండా మాట్లాడారు. ఇదే క్రమంలో ‘మైనింగ్’ అధికారులను సంప్రదిస్తే ఫోన్ కాల్ అటెండ్ చేయలేదు. చివరలో పోలీసులను సంప్రదిస్తే సిఐ సురేష్ బాబు స్పందిస్తూ విలువైన సంపదను ‘అక్రమంగా’ తీసుకెళ్లేవారు ఖచ్చితంగా నేరస్తులుగానే పరిగణిస్తాం. ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి ‘మొరపు దొంగల’ను కస్టడీలోకి తీసుకుంటామన్నారు.! అయితే.. ఎవరో ఉద్దేశం పూర్వకంగానే ‘మొరపు దొంగల’కు సహకరిస్తూ ‘రాజకీయ–అధికారుల’ అండతోనే ‘చిన్న మెట్ పల్లి’కి చెందిన ‘అక్రమంగా తరలిపోతుందని’ అన్నీ తెలిసుండీ.. నిలదీయరాని ‘శ్రేయోభిలాషులు’ బాధపడుతున్నారు.!

# ప్రియమిత్రుల 'సామాజిక బాధ్యత'!

### కోరుట్ల 'పోలీస్ స్టేషన్' ముందున్న 'స్పీడ్ బ్రేకర్'లకు రంగులు

### 'స్పీడ్ బ్రేకర్'లు కనిపించక నాలుగు వరుస యాక్సిడెంట్లు

### అధికారులకు చెప్పి లాభం లేదని.. 'ముందుకొచ్చిన పాత్రికేయులు-బీజేపీ నేతలు'







**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల పోలీసు స్టేషన్ ముందున్న 'స్పీడ్ బ్రేకర్'ల వల్ల ద్విచక్ర వాహనదారులకు ఇటీవల నాలుగు యాక్సిడెంట్లు అయ్యాయి. ఠాణా ముందు నుంచి జనాలు బైక్‌లపై వేగంగా వెళ్తున్నారని 'అధికారులకు' చెబితే వారు 'ఏదో మమ' అనిపించే పద్ధతిలో 'ఎత్తైన స్పీడ్ బ్రేకర్స్' వేసి చేతులు దులిపేసుకున్నారు. దీంతో స్టేషన్ ముందునుంచి వెళ్లేవారికి.. ఆ 'స్పీడ్ బ్రేకర్స్' కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు.

#### ముందుకొచ్చిన 'పాత్రికేయులు'.!

నిత్యం 'నేరాలు-ఘోరాల'తో బిజీగా ఉండే పోలీసులు తమ ఠాణా ముందే ఈ 'స్పీడ్ బ్రేకర్'ల వల్ల రోడ్డు ప్రమాదాలకు గురికావడం ఇబ్బందిగా ఫీలయ్యారు. మునిసి'పాలక'వర్గం లేకపోవడంతో సంబంధిత అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం ఈ ప్రమాదాలకు కారణమైంది. ఈ సమస్యకు 'తాత్కాలిక పరిష్కారం' 'ఫ్రెండ్లీ ప్రెస్‌క్లబ్' రూపంలో వచ్చింది. అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం.. 'స్పాట్ న్యూస్' ఎడిటర్ యూసఫ్ ముందుకొచ్చారు.

#### రంగు డబ్బాలతో వచ్చిన 'బీజేపీ మిత్రులు'

పాత్రికేయుల ఆలోచనకు 'మా వంతు సామాజిక బాధ్యత'గా అంటూ బీజేపీ రాష్ట్ర నేత ఆకుల రంజిత్.. మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ తోడై 'తెలుపు-పసుపు' రంగు డబ్బాలు కొనుక్కొచ్చి స్వయంగా ప్రమాదానికి కారణమైన 'స్పీడ్ బ్రేకర్'లకు సూచికలుగా పేయింట్ వేశారు. ఈ ఆలోచనను పలువురు పాత్రికేయులను.. బీజేపీ నేతలను అభినందించారు. ఎదుటి వారిని వేలెత్తి నిందించేకంటే.. చేతనైనా 'చిన్న చేయూత' చాలన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



# సర్పంచ్ పదవికి 28.6 లక్షల వేలంపాట

### జగ్గసాగర్‌లో ప్రజాస్వామ్యానికి బ్రేక్ ●ఊరినే వెలి వేసిన వీడీసీ




**నేటి సాక్షి, మెట్‌పల్లి :** తెలంగాణలో గ్రామ పంచాయితీ ఎన్నికల సంఘం నిర్వహణలో మొదటి విడతకు సంబంధించి జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో సర్పంచ్ పదవికి BC రిజర్వేషన్‌తో పాటు వీడీసీ సభ్యులు రహస్యంగా వేలంపాట నిర్వహించారు. ఈ ప్రక్రియలో ఒక వ్యక్తి రూ.28.60 లక్షలకు పదవిని దక్కించుకున్నట్లు ఆరోపణలు ఉండగా, ఎన్నికల నియమాలకు విరుద్ధంగా జరిగిన ఈ వేలంపాటను అడ్డుకున్న గ్రామస్తులపై గ్రామ బహిష్కరణ, సామాజిక బహిష్కరణ బెదిరింపులు జారీ చేశారు. ఉపసర్పంచ్, వార్డ్ సభ్యుల పదవులకు కూడా వేలంపాటలు జరుగుతున్నట్లు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు, గురటి కాపు సంఘ సభ్యులు మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూముల పంపిణీ వివాదాలు కూడా ఈ ఘటనకు కారణాలుగా కనిపిస్తున్నాయి.!

#### వీడీసీ సభ్యుల రహస్య వేలంపాట

జగ్గసాగర్ గ్రామంలో సర్పంచ్ పదవి BC కేటగిరీకి రిజర్వ్ కావడంతో 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, గ్రామ వీడీసీ సభ్యులు ఏ సమాచారం ఇవ్వకుండానే, రహస్యంగా వేలంపాట నిర్వహించారు. ఈ ప్రక్రియలో ఓ వ్యక్తి సుమారు రూ.28.60 లక్షలకు సర్పంచ్ పదవిని దక్కించుకున్నాడని ఫిర్యాదు చేసిన గ్రామస్తులు తెలిపారు. మంగళవారం నుంచి ఉపసర్పంచ్ పదవితోపాటు వార్డ్ సభ్యుల పదవులకు కూడా వేలంపాటలు జరుగుతున్నాయని, ఇది రాజ్యాంగ బద్ధంగా నిర్వహించాల్సిన ప్రజాస్వామ్య ఎన్నికల నియమాలకు పూర్తిగా విరుద్ధమని ఆరోపించారు. ఈ వేలంపాటలు గ్రామ అభివృద్ధి పేరిట వీడీసీ ఆగడాలకు అడ్డుకట్ట పడేలా మారాయని, అధికార యంత్రాంగం దీనికి మౌనంగా ఉందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు.

#### అడ్డుకున్న గ్రామస్తులకు బహిష్కరణ బెదిరింపులు

వేలంపాటలను అడ్డుకుని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగాలని కోరిన గ్రామస్తులకు గురటి కాపు సంఘ సభ్యుల నుంచి తీవ్ర బెదిరింపులకు గురయ్యారు. వీడీసీ సభ్యులు వారిని గ్రామ బహిష్కరణ చేసి..'మాతో ఎవరూ మాట్లాడకూడద'ని హుకుం జారీ చేశారు. కిరాణా షాపుల్లో నిత్యావసర వస్తువులు కొనకూడదు, స్థానిక డాక్టర్లు వారికి చికిత్స అందించకూడదు, వేలంపాటలో వచ్చిన డబ్బులు వారికి దక్కకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ బహిష్కరణకు కారణంగా గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొన్నట్లు ఫిర్యాదు చేసినవారు తెలిపారు. ప్రధాన వీడీసీ సభ్యులు, కొందరు గ్రామస్తులు కలిసి ఈ బెదిరింపులకు పాల్పడ్డారని, ఇది ఎన్నికల నియమాలకు విరుద్ధంగా గ్రామస్తులకు వ్యతిరేకంగా ఉందని ఆరోపించారు.

#### ప్రభుత్వ భూముల వివాదం

జగ్గసాగర్ గ్రామ శివారులోని వరద కాలువ కోసం సేకరించిన నిధులతో మిగిలిన ప్రభుత్వ భూమిని వీడీసీ సభ్యులు సంఘాల వారిగా కేటాయించాలని కోరుతున్నారు. చాలా సంవత్సరాల నుంచి గ్రామంలోని పశువుల కోసం గ్రామస్తులంతా ఆ భూమిని వాడుకుంటున్నారు. అయితే, ఈ ప్రభుత్వ భూమిని సొంతం చేసుకోవడానికి వీడీసీ సభ్యులు ప్రయత్నిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా నిలబడి..'ప్రభుత్వ భూమిని సొంతం చేసుకోవడం ఏమిటి.?' అని ప్రశ్నించిన గ్రామస్తులు మరోసారి బహిష్కరణకు గురయ్యారు. భూమి పంపకాలను అడ్డుకున్నందుకు ప్రధాన వీడీసీ సభ్యులు, కొందరు గ్రామస్తులు కలిసి వారిని వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ వివాదం వీడీసీ సభ్యుల వేలంపాటలకు మరింత బలం ఇచ్చినట్లుగా కనిపిస్తోంది.

#### పోలీస్ ఫిర్యాదు-ఎన్నికల అధికారికి దృష్టి

ఈ ఘటనలన్నీ భరించలేక, గురటి కాపు సంఘ సభ్యులు తోపాటు బాధిత గ్రామస్తులు మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులతోపాటు ఎన్నికల అధికారికి దృష్టికి కూడా తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. జిల్లా, మండల అధికార యంత్రాంగం వీడీసీ సర్పంచ్ పదవికి నిర్వహించిన వేలంపాటపై విచారణ జరిపి ఏ చర్యలు తీసుకుంటుందో అందరూ వేచి చూస్తున్నారు. ఈ ఘటన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో విడిసి ఆగడాలు, అధికార యంత్రాంగం వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం ఈ విడిసి ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందా అనేది ప్రశ్నార్థం.!







# అమ్మా.. 'తప్పుకోవే'! బిడ్డా... 'తగ్గేదేలే'!

### సర్పంచ్ బరిలో తల్లి, కూతురు పోటీ

### 'తిమ్మాయిపల్లి'లో కుటుంబ బంధాలు 'ఎన్నికల చిచ్చు'గా మారాయి



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం తిమ్మాయిపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ పదవికి BC మహిళలకు రిజర్వ్ అయిన సీటుకు మాజీ సర్పంచ్ శివరాత్రి రాజిరెడ్డి సతీమణి గంగవ్వ, ఆమె కూతురు సుమలత ఇద్దరూ నామినేషన్లు దాఖలు చేశారు. 8 సంవత్సరాల క్రితం సుమలత ప్రేమ వివాహం చేసుకోవడంతో కుటుంబ సత్సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో ఈ పోటీ జరుగుతోంది. గంగమ్మకు BRS మద్దతు, సుమలతకు కాంగ్రెస్ సపోర్టు ఉండగా, మొత్తం 506 ఓట్లు, 8 వార్డులతో 4 నామినేషన్ల మధ్య ప్రధాన పోటీ తల్లి-కూతురు మధ్యనే.! నామినేషన్ ఉపసంహారణ డిసెంబర్ 3 వరకు ఉండటంతో, ఎవరు విత్‌డ్రా అవుతారా లేదా బరిలో నిలుస్తారా అనేది చర్చనీయాంశంగా మారింది.

#### కుటుంబ వివాద నేపథ్యం..ఇదీ.!

తిమ్మాయిపల్లిలో మాజీ సర్పంచ్ శివరాత్రి రాజిరెడ్డి భార్య గంగవ్వ కుటుంబంలో 2017లో జరిగిన సంఘటనే ఈ పోటీకి మూలం. ఆనాటి కాలంలో సుమలత అనే తన కుమార్తె అదే గ్రామానికి చెందిన యువకుడు పల్లపు అశోక్‌ను ప్రేమించి వివాహం చేసుకుంది. తల్లిదండ్రులకు ఇష్టం లేని ఈ పెళ్లి కారణంగా కుటుంబ సత్సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఒకే ఊరులో ఉంటూ కూడా తల్లి-కూతురు మధ్య పలకరింపులు లేకుండా, చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. మొన్నటి వరకు రాజిరెడ్డి సర్పంచ్‌గా పనిచేశారు, పాలకవర్గం రద్దు కావడంతో ఆ పదవి వదిలేశారు. ఈ నేపథ్యంలో తల్లి-కూతురు మధ్య పోటీ పడటం రాజకీయాల్లో బంధుత్వాలు పనికిరావని మరోసారి రుజువుస్తోంది.

#### రాజకీయ మద్దతు-కుటుంబ విభజన

బిఆర్ఎస్ vs కాంగ్రెస్ సర్కిల్‌లో పోటీ..తాజా రిజర్వేషన్ల ప్రకారం



తిమ్మాయిపల్లి సర్పంచ్ సీటు బిసి మహిళలకు కేటాయించబడింది. దీంతో గంగమ్మ తన తల్లిదండ్రుల అనుభవాన్ని ఆధారంగా చేసుకుని నామినేషన్ దాఖలు చేసింది. ఆమెకు భారత రాష్ట్ర సమితి పార్టీ మద్దతు తెలుపుతోంది. మరోవైపు, సుమలతకు అధికార కాంగ్రెస్ పార్టీ సపోర్టు అందుతోంది. ఈ రాజకీయ విభజన కుటుంబ వివాదాన్ని మరింత ఊపందుకునేలా చేస్తోంది. గ్రామంలో ప్రధాన పోటీ తల్లి-కూతురు మధ్యేనే జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు అంచనా వేస్తున్నారు.

#### డిసెంబర్-3 వరకు వేచి చూడాల్సిన అంశాలు

నామినేషన్ల ఉపసంహారణ డిసెంబర్-3 వరకు ఉండటంతో, తల్లి-కూతురు ఇద్దరూ బరిలో నిలుస్తారా? లేదా? ఎవరో ఒకరు విత్‌డ్రా అవుతారా? అనేది ఇప్పుడు ప్రధాన చర్చ. గ్రామస్తులు 'విత్‌డ్రా అవుతారా'? బరిలో నిలుస్తారా? అని ప్రశ్నిస్తూ, ఈ పోటీ రసవత్తరంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. అసలు తల్లి కూతురుకు అవకాశం ఇస్తుందా.? లేదా.? కూతురు తల్లికి అవకాశం ఇస్తుందా.? అనేది సంశయమే.! ఈ ఘటన పచ్చని పల్లెల్లో పంచాయతీ ఎన్నికలు 'చిచ్చు' పెడుతున్నాయని, బంధాల మధ్య 'వాడి వేడీ'గా మారాయని వాదనలు వినిపిస్తున్నాయి.!గతంలో బంధుత్వాల మధ్య జరిగిన పోటీలు వేరు, కానీ ఇది తాజా ఘటనగా ఆసక్తి రేపుతోంది.

#### పంచాయతీ పోరు రాజుకునే అవకాశం

తిమ్మాయిపల్లి గ్రామంలో ఈ పోటీ వల్ల అన్యోన్యంగా సాగిన అనుబంధాలు ఎన్నికల చిచ్చుగా మారాయి. గ్రామస్తులు ఈ విషయాన్ని బాహటంగా చర్చించుకుంటూ..'పచ్చని పల్లెలో 'పంచాయితీ' ఎవరి పక్షమో వేచి చూడాల్సిందే' అని అంటున్నారు. పరిశీలకులు ఈ పోరు రాష్ట్ర వ్యాప్తంగా రాజుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. తల్లి-కూతురు మధ్య పోటీకి కారణాలు ఏమైనా ఉండొచ్చు, కానీ ఇది రాజకీయాల్లో బంధత్వాలు పనికిరావని ప్రపంచానికి తెలియజేస్తోంది. డిసెంబర్ 3 తేదీ వరకు వేచి చూడాల్సిన చిక్కుముడి వీడాలంటే, ఈ ఘటన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కుటుంబ డ్రామానికి మరో ఉదాహరణగా నిలుస్తుంది.!

# రెండో వన్డేకు అంతా రెడీ



## మళ్లీ రో-కోపైనే అందరి కళ్లు!
## మరో ఆసక్తికర పోరుకు సిద్ధం
## నేడు రాయ్‌పూర్ వేదికగా రెండో వన్డే

సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. నేడు రాయ్‌పూర్ వేదికగా జరిగే రెండో వన్డేలో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి వన్డే తరహాలోనే రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. తద్వారా ఆఖరి మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే యోచనలో ఉంది. మరోవైపు తొలి వన్డేలో తృటిలో విజయాన్ని చేజార్చుకున్న సౌతాఫ్రికా.. రెండో మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో ఉంది. తొలి మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీతో చెలరేగడం.. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో అప్‌కమింగ్ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఇరు జట్లు రాయ్‌పూర్ చేరుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాయి. అయితే తొలి వన్డేలో రిషభ్ పంత్‌ను పక్కనపెట్టి రుతురాజ్ గైక్వాడ్‌ను ఆడించడం విమర్శలకు దారి తీసింది. ఈ అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను దేశవాళీ క్రికెట్ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు. అయితే రుతురాజ్ గైక్వాడ్‌కు మరో అవకాశం ఇస్తారా? లేక రిషభ్ పంత్‌ను తుది జట్టులోకి తీసుకొస్తారా? అనేది చూడాలి. ఒకవేళ పంత్‌ను ఆడించాలనుకుంటే రుతురాజ్ బెంచ్‌కు పరిమితమవుతాడు. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టును మార్చే అవకాశాలు లేవు. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ బరిలోకి దిగనున్నారు. తొలి వన్డేలో యశస్వి జైస్వాల్ నిరాశపర్చాడు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో అతనికి వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను సత్తా చాటాలి. మరోవైపు రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఫస్ట్ డౌన్‌లో విరాట్ కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. తొలి వన్డేలో అద్భుత శతకంతో కోహ్లీ రెట్టించిన ఉత్సాహంతో ఉన్నాడు. నాలుగో స్థానంలో రుతురాజ్ గైక్వాడ్, రిషభ్ పంత్‌ల్లో ఒకరు బరిలోకి దిగనున్నారు. వాషింగ్టన్ సుందర్ ఐదో స్థానంలో ఆడనుండగా.. కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. సుందర్ విఫలమైనా.. రాహుల్ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఏడో స్థానంలో జడేజా దూకుడుగా ఆడి విలువైన పరుగులు జోడించాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణలు పేసర్లుగా కొనసాగనున్నారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డితో పాటు ధ్రువ్ జురెల్, తిలక్ వర్మకు నిరాశే ఎదురవ్వనుంది. ఆల్‌రౌండర్ కోటాలో ఆడాల్సిన నితీష్ కుమార్ రెడ్డి పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతుండటంతో పక్కనపెట్టేసారు. అతని స్థానంలో హర్షిత్ రాణాను ఆడిస్తున్నారు. హర్షిత్ రాణా తొలి వన్డేలో 3 వికెట్లతో సత్తా చాటాడు. అయితే రాంచీ వన్డేలో 349 స్కోర్ చేసినా, భారత్ అతి కష్టంమీద నెగ్గిందనడంలో సందేహం లేదు. భారీ ఛేదనలో సౌతాఫ్రికా ఇన్నింగ్స్ ప్రారంభంలోనే 3 కీలక వికెట్లు కోల్పోయినా, మ్యాచ్ అక్కడదాకా వచ్చిందంటే మన బౌలింగ్? ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాయ్?పుర్ పిచ్ స్పిన్నర్లతోపాటు పేసర్లకు కూడా అనుకూలమే. హర్షిత్ రాణా, అర్షదీప్, కుల్దీప్ వికెట్లు తీసినా భారీగా పరుగులు ఇచ్చుకున్నారు. తొలి మ్యాచ్?లో నుంచి పాఠాలు నేర్చుకొని, అవి రిపీట్ కాకుండా చూడాల్సిన బాధ్యత బౌలర్లదే. ప్రత్యర్థి సౌతాఫ్రికా రాంచీ మ్యాచ్?లో ఓడినా, వాళ్లు పోరాడిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ఓవైపు వికెట్లు పడుతున్నా ఆఖరు బ్యాటర్? దాకా పోరాడారు. ఆ రోజు టార్గెట్ ఓ 30 పరుగులు తక్కువ ఉంటే ఫలితం మారేదేమో! ఇక తొలి వన్డేలో ఓటమితో సౌతాఫ్రికా, రెండో మ్యాచ్?కు మరింత సన్నద్ధంగా తిరిగి వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. బార్ట్?మాన్, సుబ్రయన్, బర్గర్ బౌలింగ్?లో కీలకం కానుండగా, మార్?క్రమ్, డికాక్, రికెల్?టన్, టోనీ జార్జిలతో సౌతాఫ్రికా బలంగా కనిపిస్తుంది. ఇక ఆల్?రౌండర్ మార్కో యాన్సెన్? ఆ జట్టుకు అతిపెద్ద బలంగా ఉన్నాడు. అతడిని ఎదుర్కోవడం భారత్?కు పెద్ద సవాల్ కానుంది. రాయ్‌పూర్ పిచ్ బ్యాలెన్స్?గా ఉంటుంది. తొలి మ్యాచ్?లాగానే ఇందులోనూ భారీ స్కోర్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. స్పిన్నర్లు, పేసర్లు ఇద్దరూ ఈ పిచ్‌పై ప్రభావం చూపుతారు. భారత్?లోని అతిపెద్ద మైదానాలలో రాయ్?పుర్ స్టేడియం ఒకటి. బౌండరీ లైన్లు చాలా దూరంగా ఉంటాయి.

**సౌతాఫ్రికాతో తొలి వన్డే తుది జట్టు(అంచనా)**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్/రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్, కేఎల్ రాహుల్(కెప్టెన్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా.

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్(కెప్టెన్), కీపర్, రిషభ్ పంత్(కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్.



## మ్యాక్స్‌వెల్ ఐపీఎల్‌కు గుడ్‌బై

ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్‌వెల్ కూడా ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పాడు. ఐపీఎల్ 2026 మినీ వేలానికి తన పేరును రిజిస్టర్ చేసుకోలేదని తెలిపాడు. క్రికెటర్‌గా ఎదిగేందుకు ఐపీఎల్ తనకు ఎంతో ఉపయోగపడిందని, వరల్డ్ క్లాస్ ప్లేయర్లతో ఆడే అవకాశం దక్కిందని సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్‌ను పంచుకున్నాడు. ఐపీఎల్ అభిమానుల ప్రేమ వెల కట్టలేనిదని, తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పాడు. ఐపీఎల్ రిటైర్మెంట్ గురించి ప్రస్తావించకపోయినా.. హింట్ ఇచ్చాడు. 'ఐపీఎల్‌లో ఎన్నో మరపురాని సీజన్స్ తర్వాత ఈ ఏడాది వేలంలో నా పేరును రిజిస్టర్ చేసుకోవద్దని నిర్ణయించుకున్నాను. ఇది చాలా పెద్ద నిర్ణయం. ఈ లీగ్ నాకు ఇచ్చిన ప్రతిదానికీ ఎంతో కృతజ్ఞతతో ఈ నిర్ణయం తీసుకుంటున్నా. ఒక క్రికెటర్‌గా ఎదిగేందుకు నాకు ఐపీఎల్ ఎంతో ఉపయోగపడింది. వరల్డ్ క్లాస్ ప్లేయర్లతో పాటు అద్భుతమైన ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహించే అవకాశం కల్పించింది. క్రికెట్ అంటే ఎంతో అభిరుచి గల అభిమానుల ముందు ఆడే అవకాశాన్నిచ్చింది. ఐపీఎల్‌లోని జ్ఞాపకాలు, సవాళ్లు, భారత అభిమానుల ఉత్సాహం నాతో శాశ్వతంగా ఉంటాయి. ఇన్నేళ్లుగా మీరు అందించిన మద్దతుకు ధన్యవాదాలు. మళ్లీ త్వరలో కలుస్తామని ఆశిస్తున్నాను'అని మ్యాక్స్‌వెల్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఇప్పటికే ఆండ్రీ రస్సెల్, ఫాఫ్ డుప్లెసిస్ ఐపీఎల్‌కు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో మ్యాక్స్‌వెల్ చేరాడు. వేలంలో అమ్ముడుపోమని గ్రహించే ఈ ముగ్గురు ఆటగాళ్లు మినీ ఆక్షన్‌కు దూరంగా ఉన్నారని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2012లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన మ్యాక్స్‌వెల్ ముంబై ఇండియన్స్(2013), పంజాబ్ కింగ్స్ (2014-2017, 2020-21, 2025), ఢిల్లీ క్యాపిటల్స్(2018) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(2021-2024) మొత్తం నాలుగు జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. ఈ నాలుగు జట్ల తరఫున 141 మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ 23.88 సగటుతో 2819 పరుగులు చేశాడు. ఇందులో 18 హాఫ్ సెంచరీలున్నాయి. పంజాబ్ కింగ్స్ తరఫున గత సీజన్‌లో 7 మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ 48 పరుగులే చేసాడు. దాంతో ఆ జట్టు అతన్ని వేలంలోకి వదిలేసింది.



## చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ

టీమిండియా స్టార్ ఓపెనర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. టీ20ల్లో 19 బంతుల్లోపు 7 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీలో భాగంగా ఉప్పల్ వేదికగా బరోడాతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున 18 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఐపీఎల్ హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్‌లో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. 19 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50 పరుగులు చేసి లింబానీ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. గత ఆదివారం బరోడాతో జింఖాన మైదానంలో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ భారీ శతకంతో చెలరేగాడు. 52 బంతుల్లో 148 పరుగులు చేశాడు. అదే జోరును తాజా మ్యాచ్‌లోనూ చూపించాడు. టీ20ల్లో అభిషేక్ శర్మకు 19 బంతుల్లోపు ఇది ఏడో హాఫ్ సెంచరీ. అయితే ఇందులో మూడు హాఫ్ సెంచరీ పంజాబ్ తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనే నమోదు కాగా.. మరో మూడు ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున వచ్చాయి. భారత్ తరఫున ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 17 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ ఏడు హాఫ్ సెంచరీలు కూడా 2024 తర్వాతే నమోదు కావడం గమనార్హం. ఈ ఏడు హాఫ్ సెంచరీలను అభిషేక్ శర్మ 12, 14, 16, 17, 19 బంతుల్లో సాధించాడు. ఈ క్రమంలో అభిషేక్ శర్మ.. కీరన్ పోలార్డ్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను అధిగమించాడు. కీరన్ పొలార్డ్ 14, 17, 17, 18, 19, 19 బంతుల్లో 6 హాఫ్ సెంచరీలు నమోదు చేయగా.. ట్రావిస్ హెడ్ 16, 16, 17, 18, 19 బంతుల్లో 5 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా విధ్వంసంతో బరోడా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. అభిషేక్ శర్మకు తోడుగా అన్మోల్‌ప్రీత్ సింగ్(32 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ 8 వికెట్లకు 222 పరుగులు చేసింది. అనంతరం బరోడా 19.1 ఓవర్లలో 3 వికెట్లకు 224 పరుగులు చేసి గెలుపొందింది. హార్దిక్ పాండ్యా(42 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 నాటౌట్), శివాలిక్ శర్మ(31 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 47 నాటౌట్) పరుగులతో రాణించాడు.

## ఐపీఎల్ 2026 మినీ వేలంలో హోరాహోరీ తప్పదా!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలం ఉత్కంఠభరితంగా జరగనుంది. డిసెంబర్ 16న అబుదాబిలో జరగనున్న ఈ మినీ, కానీ హై-ఇంటెన్సిటీ వేలం కోసం మొత్తం 1,355 మంది ఆటగాళ్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈసారి భారత్‌కు చెందిన చాలా మంది డొమెస్టిక్ ప్లేయర్లతో పాటు ప్రపంచంలోని టాప్ క్లాస్ అంతర్జాతీయ ఆటగాళ్లు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. భారత క్రికెటర్ల జాబితాలో మయాంక్ అగర్వాల్, రవి బిష్ణోయ్, దీపక్ హుడా, కెఎస్ భరత్, వెంకటేష్ అయ్యర్, పృథ్వీ షా, శివం మావి, నవదీప్ సైనీ, చేతన్ సకారియా, రాహుల్ త్రిపాఠి వంటి ఆటగాళ్లు ఉన్నారు. కొత్త సీజన్‌లో తమకు మంచి అవకాశం లభిస్తుందని వారు భావిస్తున్నారు. బీసీసీఐ త్వరలో ఆటగాళ్లందరి బేస్ ప్రైస్‌తో అధికారిక జాబితాను విడుదల చేస్తుంది. క్రికెట్‌బజ్ నివేదిక ప్రకారం, 13 పేజీల ఈ జాబితాలో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన పలువురు అంతర్జాతీయ క్రికెటర్లు ఐపీఎల్ మినీ వేలంలోకి వచ్చారు. ఆస్ట్రేలియాకు చెందిన కామెరాన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, మాథ్యూ షార్ట్ ఇందులో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. గత రెండు సీజన్ల నుంచి స్టీవ్ స్మిత్ అమ్ముడుపోవడం లేదు. నిలకడ లేమి, సత్తా చాటే ఇన్నింగ్స్ ఆడకపోవడం.. కీలక సందర్భాలలో జట్టుకు అందుబాటులో ఉండకపోవడం మైనస్ అవుతున్నాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియా టీ20 జట్టులో భాగం కావడానికి ఐపీఎల్‌లో రాణించాలని ఆశగా ఎదరుచూస్తున్నాడు. గ్లెన్ మాక్స్‌వెల్ దారుణ ఆటతీరుతో విసిగిపోయి పంజాబ్ కింగ్స్ సైతం అతడ్ని రిలీజ్ చేసింది. అయితే తాను ఐపీఎల్ మినీ వేలానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. ఆస్ట్రేలియా వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిస్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే పెళ్లి కారణంగా అతడు సీజన్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాడా లేదా అనే దానిపై స్పష్టత లేదు. అయినప్పటికీ, జోష్ ఇంగ్లీష్ వేలంలో పేరు నమోదు చేయడం ద్వారా ఐపీఎల్కి తిరిగి రావాలనే ఆసక్తి ఉన్నట్లు హింట్ ఇచ్చాడు. వేలానికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద ఎక్కువ నగదు ఉంది. ఆండ్రీ రస్సెల్, వెంకటేష్ అయ్యర్‌తో సహా పలువురు స్టార్ ప్లేయర్లను వేలంలోకి విడుదల చేయడంతో కేకేఆర్ వారి పర్సులో అత్యధిక మొత్తం మిగిలి ఉంది. రస్సెల్ ఐపీఎల్ క్రికెట్ నుండి రిటైర్ అయినా, ఈ సీజన్లో కేకేఆర్లో కొత్త ఇన్నింగ్స్ మొదలుపెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. దీని తరువాత, రెండవ స్థానంలో చెన్నై సూపర్ కింగ్స్ ఉంది. సీఎస్కే ఫ్రాంచైజీ రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్ వంటి ఆటగాళ్లను వేలంలోకి విడుదల చేసింది. ఆశ్చర్యకరంగా శ్రీలంక పేసర్.. జూనియర్ మలింగాగా పిలచుకునే మతీషా పతిరణాను కూడా సీఎస్కే రిటైన్ చేసుకోకుండా వదిలివేసింది. దాంతో ఈ మినీ వేలంలో పతిరణ కోసం గట్టిగానే బిడ్ జరిగే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. పలువురు భారత స్టార్ ప్లేయర్లను సైతం జట్లు రీటైన్ చేసుకోలేదు. మహ్మద్ షమీ లాంటి స్టార్ పేసర్‌ను సన్‌రైజర్స్ జట్టు రిలీజ్ చేయడం తెలిసిందే.

## అర్జున్ టెండూల్కర్ ఆల్ రౌండర్ షో



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఆల్-రౌండర్‌గా తన ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు. దేశీయ టీ20 టోర్నమెంట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గోవా జట్టు తరఫున ఆడుతున్న అర్జున్, మధ్యప్రదేశ్‌పై జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బౌలర్ పవర్‌ప్లేలో అద్భుతమైన స్పెల్‌తో కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును కట్టడి చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడు. గోవా జట్టు ఈ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అర్జున్ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఈ సీజన్‌లో గోవా తమ రెండో విజయాన్ని నమోదు చేసింది. మధ్యప్రదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 170 పరుగులు చేసింది. కానీ అర్జున్ టెండూల్కర్ పవర్‌ప్లేలో వేసిన కీలకమైన స్పెల్ కారణంగా వారు మరింత పెద్ద స్కోరు చేయలేకపోయారు. గోవా తరఫున తొలి ఓవర్‌ను వేసిన అర్జున్, ఐదో బంతికే శివాంగ్ కుమార్ను డకౌట్ చేసి ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాతి ఓవర్‌లోనే మరో కీలక వికెట్ అంకుష్ సింగ్ను కూడా అవుట్ చేశాడు. చివరి ఓవర్లలో కొంచెం ఎక్కువ పరుగులు ఇచ్చినా, అతను వెంకటేష్ అయ్యర్‌ను కేవలం 6 పరుగులకే అవుట్ చేసి తన మూడో వికెట్‌ను సాధించాడు. ఈ మ్యాచ్‌లో గోవా తరఫున బెస్ట్ బౌలింగ్ పర్ఫామెన్స్ (3 వికెట్లు) చేసింది అర్జున్ టెండూల్కరే. మధ్యప్రదేశ్ తరఫున హర్‌ప్రీత్ సింగ్ అజేయంగా 80 పరుగులు చేయగా, కెప్టెన్ రజత్ పాటిదార్ 29 పరుగులు, ఆఖర్లో అంకిత్ వర్మ 4 సిక్సర్ల సహాయంతో 34 పరుగులు చేశారు. మధ్యప్రదేశ్ విధించిన 170 పరుగుల లక్ష్యాన్ని గోవా 18.3 ఓవర్లలో సులభంగా ఛేదించింది. బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన తర్వాత, అర్జున్ టెండూల్కర్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా కూడా బరిలోకి దిగాడు. బ్యాటింగ్‌కు రాగానే మూడు ఫోర్లు కొట్టి దూకుడు చూపినా, 16 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద తిరుపరేష్ సింగ్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత అభినవ్ తల్వారేజా, కెప్టెన్ సుయష్ ప్రభుదేసాయి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ కలిసి 66 బంతుల్లో 89 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కెప్టెన్ సుయష్ ప్రభుదేసాయి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి అజేయంగా 75 పరుగులు చేశాడు. చివర్లో లలిత్ యాదవ్ తో కలిసి కేవలం 27 బంతుల్లో 57 పరుగులు జోడించి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ విజయంతో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గోవా తమ రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. అర్జున్ టెండూల్కర్ ఆల్-రౌండర్ ప్రదర్శన, ముఖ్యంగా పవర్‌ప్లేలో అతడు చూపిన బౌలింగ్ పర్ఫామెన్స్, గోవా విజయంలో కీలక పాత్ర పోషించింది.

# హిందీలో అడుగు పెట్టాలంటే ఆర్బాటం తప్పనిసరి

## మళయాల నటుడు దుల్కర్ సల్మాన్



హిందీ, మలయాళ చిత్ర పరిశ్రమల మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని నటుడు దుల్కర్ సల్మాన్ అన్నారు. హిందీలో ప్రవేశించాలంటే హంగూ..ఆర్భాటంఅవసరం అన్నారు. లేదంటే మనలను కనీసం చూడకూడా చూడరని వ్యాఖ్యానించారు. భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్న దుల్కర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్‌లో పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. హిందీ సినిమాలో నటించేటప్పుడు పెద్ద స్టార్ అని అనిపించుకోకపోతే వాళ్లు ఎంతో నిర్లక్ష్యం చేస్తారని అన్నారు. తాను బాలీవుడ్‌లో నటించేటప్పుడు నా చుట్టూ ఎప్పుడూ ఇద్దరు వ్యక్తులు ఉండేవారు. నేను స్టార్ అని అందరినీ నమ్మించాల్సి వచ్చింది. లేకపోతే నాకు కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా ఉండదు. మోనిటర్ చూడడానికి స్థలం కూడా ఇవ్వరు. మన చుట్టూ జనాలు ఉంటేనే వాళ్లు మనల్ని గుర్తిస్తారు. లగ్జరీ కారులో వస్తేనే మనల్ని స్టార్ అనుకుంటారు. అలాంటి భావన దురదృష్టకరం. మలయాళ సినిమా సెట్‌లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎక్కువ ఖర్చు ఉండదు. లగ్జరీకి ప్రాధాన్యం ఇవ్వరు. రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాల్లో షూటింగ్ చేస్తాం. ఇంటినుంచి అన్నీ తెచ్చుకుంటాం. ఎక్కువగా సొంత ఖర్చులే పెట్టుకుంటాం అని దుల్కర్ అన్నారు. 2018లో దుల్కర్ కార్వాన్ చిత్రంతో హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఇటీవలే 'కాంత'తో ప్రేక్షకులను పలకరించారు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 12 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి.



## అడల్ట్ కామెడీతో సైక్ సిద్ధార్థ

టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్ధార్థ'. మీలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.



# సెలబ్రిటీలు మరణిస్తే ఇంత దిగజారుడా

## ఇదేం జర్నలిజం అంటూ వాపోయిన జాన్వీ

సెలబ్రిటీలు మరణించినప్పుడు మీడియా వ్యవహరిస్తోన్న తీరుపై నటి జాన్వీకపూర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తల్లి శ్రీదేవి మరణించినప్పుడు అందరూ తనను టార్గెట్ చేశారని బాధ పడ్డారు. కొందరు తన మాటలను మీమ్స్‌గా కూడా ఉపయోగించుకున్నారని అవి చూసినప్పుడు కలిగిన బాధ మాటల్లో వర్ణించలేనని అన్నారు. తాజాగా లెజెండరీ నటుడు ధర్మేంద్ర మృతి చెందినప్పుడు కూడా మీడియా అత్యుత్సాహం చూపించిందని అది నిజమైన జర్నలిజం కాదని జాన్వీ అసహనం వ్యక్తంచేశారు.తన తల్లి మరణించినప్పుడు టీవీ చూడడానికి కూడా భయం వేసిందని జాన్వీ అన్నారు. అమ్మ మరణంపై ఎన్నో అవాస్తవాలు రాశారు. ఒక కూతురుగా ఎంతో గందరగోళానికి గురయ్యాను. ఎప్పటికీ కోలుకోలేనేనని భయపడ్డా. ఆ తర్వాత అన్నీ అర్థం చేసుకొని నా పనిపై దృష్టిపెట్టాను అని జాన్వీ చెప్పారు. తాను ఇండస్ట్రీలోకి రావడానికి కొన్ని నెలల ముందే మా అమ్మ ఈ లోకాన్ని విడిచిపెట్టింది. నా తొలి చిత్రం ప్రచారంలో నేను మా అమ్మను గుర్తుచేసుకుంటూ చెప్పిన మాటలపై కొందరు మీమ్స్ చేశారు. నన్ను టా÷-గ్గ÷ట్ చేసి మాట్లాడేవారు. అవి చూసి కొన్ని రోజులు అన్నిటికీ దూరంగా ఉన్నాను. ఆ కాలాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఆ సమయంలో నేను ఏది చెప్పినా అది అందరికీ తప్పుగానే అనిపించేది. తల్లి మరణంపై కుమార్తె బాధ పడితే దాన్ని కూడా అపహాస్యం చేస్తారని ఎవరైనా ఊహించగలరా. ధర్మేంద్ర విషయంలో కొందరు మరింత దిగజారి ప్రవర్తించారు. సెలబ్రిటీల విషయంలో ఇలా జరగడం ఇదే తొలిసారి కాదు.. వ్యూస్, లైక్స్ కోసం ఇష్టం వచ్చింది రాస్తున్నారు. ఇలాంటి ధోరణిని ప్రోత్సహించకూడదని జాన్వీ అన్నారు.



### యానిమల్ ఛాన్స్ వచ్చివుంటే తిరస్కరించే దాన్ని: రసిక దుగల్

బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మీర్జాపూర్', 'ఢిల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అది నా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు 'యానిమల్' వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా 'నో' చెప్పేదాన్ని. ఎందుకంటే పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రాజెక్ట్‌ను నేను ఒకరోజు అంగీకరిస్తానేమోననేదే నా అతిపెద్ద భయం అని రసిక దుగల్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# బంధం ఉన్నంత వరకే కొనసాగుతుంది

## రాజ్‌నిడుమోరు మాజీ భార్య శ్యామాలి



తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంపై రాజ్ మాజీ భార్య శ్యామాలి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నో రోజులుగా వస్తోన్న రూమర్స్‌కు చెక్ పెడుతూ దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఈ జంటకు నెటిజన్లు, సెలబ్రిటీలు శుభాకాంక్షలు తెలుపుతోన్న వేళ.. రాజ్ మాజీ భార్య శ్యామాలి పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఎప్పుడూ తన ఆలోచనలను సోషల్ మీడియా వేదికగా పంచుకునే ఆమె తాజాగా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. 'ఈ అనంత విశ్వంలో మనం ఒక మూల ఉన్నాం' అని అర్థం వచ్చేలా ఒక ఇమేజ్ షేర్ చేశారు. రాజ్ – సమంతల వివాహం జరిగిన రోజు సోమవారం కూడా శ్యామాలి పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని ఆమె రాసుకొచ్చారు. అలాగే, మనతో రుణం ఉన్నంత వరకే బంధాలు అన్నీ ఉంటాయి. రుణం తీరిన తర్వాత బంధం శాశ్వతంగా దూరమవుతుందని శ్యామాలి ఐదు రోజుల క్రితం తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు.



## సమంత దంపతులు అమెరికాలో సెటిల్ అవుతారా?

రాజ్, సమంతల వివాహంపై గతంలో జ్యోతిష్యుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023 జూన్ 27న ఆయన చేసిన ట్వీట్‌లో .. సమంత 2024లో ప్రేమలో పడుతుంది, 2025లో రెండో పెళ్లి చేసుకుంటుంది, 2026లో భర్తతో కలిసి అమెరికాలో సెటిల్ అవుతుందని పేర్కొన్నారు. ఈ జోష్యంలో ముందటి రెండు విషయాలు నిజమవడంతో, ఇప్పుడు మూడో అంశం సమంత 2026లో అమెరికాకు వెళ్లి సెటిల్ అవుతుందా? అని నెటిజన్స్ ముచ్చటించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రశాంత్ కినీ కూడా తాజాగా స్పందిస్తూ, సమంత విషయంలో నేను చెప్పిన జ్యోతిష్యం నిజమైంది అని మరోసారి పోస్ట్ చేశారు. అయితే సమంత 2026లో అమెరికాలో సెటిల్ అయితే?ఆమె సినిమాలకు గుడ్‌బై చెబుతుందా? ఇకపై టాలీవుడ్ ప్రాజెక్టుల్లో కనిపించదా? అంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం

- జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన -ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణం అర్బన్ హౌసింగ్ కాలనిలో 37 మంది వాటర్ మెన్ లు ఉన్నా నీటి సమస్య వస్తుందని ప్రజలకు నీటి సరఫరా లో సమస్య లేకుండా వాటర్ మెన్ లను అధికారులు పర్యవేక్షించాలి., అమృత్ 2.0 కార్యక్రమంలో నిధులు ఉన్నాయని నిధులు వెచ్చించి తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి., వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ పై ఆధారపడకుండా,తాగు నీటికి శాశ్వత ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని,నీటి సరఫరా కు మోటార్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ధర్మసముద్రం ,SKNR వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ ల పనులు శరవేగంగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు., అర్బన్ హౌసింగ్ కాలని లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా వాణిజ్య సముదాయాలు (వెండింగ్ జోన్) ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు., పట్టణం హరిత హారం లో భాగంగా నాటిన మొక్కల సంరక్షణ కు చర్యలు తీసుకోవాలని మొక్కలు లేని దగ్గర మొక్కలను నాటాలని అన్నారు., జగిత్యాల పట్టణంలో భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని లేవుట్ ప్రకారం సెట్ బాక్ తీసుకొని ఇంటి,వాణిజ్య సముదాయాలు నిర్మించే విధంగా కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన de, ఆనంద్ TPO,శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ లు చాంద్ పాషా,కొలగాని సత్యం,దుమాల రాజ్ కుమార్, TPBO శ్రీకర్ ae లు అనిల్,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



- దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపిన - గడికోట శ్రీకాంత్ రెడ్డి..
- 10 -15 ఏళ్లుగా నిరంతరంగా పెన్షన్ పొందుతున్న దివ్యాంగులను జాబితా నుంచి తొలగించడం ప్రజాహితానికి విరుద్ధం.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: దివ్యాంగుల సంక్షేమంపై జగన్ పాలనలో చేసిన సేవలు చారిత్రాత్మకాలుగా దివ్యాంగుల మదిలో నిలిచిపోయాయని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయచోటి మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. డిసెంబరు 3వ తారీకున ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. మనిషిని తీర్చిదిద్దేది శరీర సామర్థ్యం కాదని, మనసులోని మంచితనం, ధైర్యం, పట్టుదలే నిజమైన బలమని ఆయన పేర్కొన్నారు. జీవితంలో ఏ అవరోధం వచ్చినా ఆత్మన్యూనతకు లోను కాకుండా, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని దివ్యాంగులకు గడికోట శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గత జగన్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని సేవగా, బాధ్యతగా తీసుకుని ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాయచోటి జిల్లా పరిధిలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి సహకారంతో ట్రై సైకిళ్లు, బ్యాటరీ త్రీ వీలర్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు వంటి అవసరమైన సహాయక పరికరాలు, సబ్సిడీ లోన్లు పంపిణీ చేసిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి ఎడాదిన్నర పూర్తవుతున్న ఏ ఒక్క వర్గ ప్రజలకు న్యాయం చేసింది లేదని ప్రతి ఒక వర్గ ప్రజలకు అన్యాయమే చేకూరుతావుందని ఏది చేయకపోయినా దివ్యాంగులనైనా ఆదుకోవాలని వాళ్ల ఉపాధి కొరకు కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని వడ్డీ లేని రుణాలు అందించి వాళ్ల కుటుంబాన్ని ఆదుకోవాలని గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. దివ్యాంగుల సమస్యలు, అవసరాలను తెలుసుకుని పరిష్కరించడానికి గత ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలు కూడా ఏర్పాటు చేసిందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి దివ్యాంగుడికి జగన్ పాలనలో నిష్పక్షపాతంగా పెన్షన్ అందేదని నేటి కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్నా వికలాంగుల పెన్షన్లతో పాటు ఏ కొత్త పెన్షన్లును మంజూరు చేయలేక పోతున్నారని ఆయన ఆరోపించారు. ఇది వరకే పెన్షన్ పొందుతున్న దివ్యాంగులకు సదరం రీ వెరిఫికేషన్ పేరిట పెన్షన్ల కోతకు పాల్పడటం అత్యంత అన్యాయంతో కూడిన అమానుషమని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. 10-15 ఏళ్లుగా నిరంతరంగా పెన్షన్ పొందుతున్న దివ్యాంగులను కూడా జాబితా నుంచి తొలగించడం ప్రజాహితానికి విరుద్ధమన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్ల వయస్సు నుంచే పెన్షన్ ఇస్తామని ఎన్నికల ముందు ఘోషించిన హామీని కూటమి ప్రభుత్వం పూర్తిగా మరిచి పోయిందన్నారు. వాగ్దానాలు కేవలం మాటలుగానే మిగిలి పోయాయని, సామాజిక న్యాయంపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం బహిర్గతమైందని వ్యాఖ్యానించారు. దివ్యాంగుల గౌరవం, హక్కులను కాపాడుకోవడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు..

# అపోలోలో ఘనంగా ఫిజియోథెరపీ గ్రాడ్యుయేషన్ డే



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, డిసెంబర్ 02: అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్) పరిధిలోని కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ నిర్వహించిన 2020 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. విద్యా ప్రమాణాల్లో నూతనోత్సాహాన్ని నెలకొల్పుతూ, వరుసగా వంద శాతం ఫలితాలు సాధిస్తూ, మెరుగైన ప్లేస్‌మెంట్‌లు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన ఈ కళాశాల నుంచి మరో బ్యాచ్ విజయవంతంగా పట్టాలు అందుకోవడంతో, మొత్తం క్యాంపస్ ఆనందోత్సాహాలతో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ "ఫిజియోథెరపీ పుట్టుక నుంచి జీవనాంతం వరకు ప్రతి దశలో కీలక పాత్ర పోషించే గొప్ప వైద్య రంగం. ప్రపంచవ్యాప్తంగా ఫిజియోథెరపిస్ట్‌లకు అవకాశాలు విస్తృతంగా పెరుగుతున్నాయి. డిగ్రీతో ఆగిపోకుండా స్పెషలైజేషన్లలో ముందుకు సాగుతూ తల్లిదండ్రులు-సంస్థ పేరు, గౌరవం నిలబెట్టాలి" అని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి. కిరణ్ మాట్లాడుతూ "ఫిజియోథెరపీ మనిషి జీవితంలోని ప్రతి దశకు అవసరమైన వైద్యసేవ. విద్యార్థులు తమ జ్ఞానం, నైపుణ్యాన్ని సేవాభావంతో సమాజానికి అందించాలి" అని కోరారు. ఈ ఏడాది విద్యార్థులంతా తమ ఇంటర్న్‌షిప్‌లను విజయవంతంగా పూర్తి చేసి గ్రాడ్యుయేషన్‌కు అర్హులయ్యారని, ఇప్పటి వరకు మూడు బ్యాచ్‌లు వరుసగా వంద శాతం ఫలితాలు సాధించడం ఈ కళాశాల ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి చేర్చిందని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్లలోనూ కాలేజ్ నిరంతర పురోగతి కొనసాగిస్తోంది. ఈ సంవత్సరం పలువురు విద్యార్థులు అపోలో ఆసుపత్రులలోనే నియామకాలు పొందగా, మరికొందరు ఇతర ప్రముఖ వైద్య సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని డా. కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్‌ఫ్రెడ్ జె. ఆగస్టిన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్‌రెడ్డి పాల్గొని గ్రాడ్యుయేట్లను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు,సభలు, సమా వేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.




# కేంద్ర హొంశాఖ మంత్రి ని కలిసిన చిత్తూరు ఎంపీ

## కేంద్ర మంత్రి, ఏపి మంత్రులతో పాటు కేంద్ర మంత్రి, సహచర ఎంపీలతో కలిసి కేంద్ర హొంశాఖ మంత్రి ని కలిసిన చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) న్యూ ఢిల్లీ డిసెంబర్ 2 :** ఢిల్లీలో కేంద్ర హొంశాఖ మంత్రి అమిషాను చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు మర్యాదపూర్వకంగా కలిసి మొంథా తుఫాను ప్రభావం వలన జరిగిన నష్టం అంచనా సమగ్ర నివేదికను కేంద్ర మంత్రి అమిత్ షా గారికి , అందించిన మంత్రులు నారా లోకేష్, అనిత , కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ,ఎంపిలు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మొంథా తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ను ఆదుకోవాలని హొం మంత్రికి విజ్ఞప్తి చేసిన మంత్రులు నారా లోకేష్, అనిత , కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు,ఎంపిలు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు

# రేపు పొలాసలో లక్ష్మీ సరస్వతీ హొవనం

## లలితామాత ఆలయ ఫౌండర్ చైర్మన్ స్వరూప



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ఈ నెల 4 గురువారం పౌర్ణమి సందర్భంగా పొలాసలోని లలితమాత ఆలయంలో శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మీ సరస్వతీ హొవన కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నామని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు. లలితామాత ఆలయంలో ప్రతి ఫౌర్ణమి రోజున హొమం, యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంగళవారం స్వరూప తెలిపారు. శ్రీ నంబీ వేణుగోపాలాచార్య కౌశిక మంగళశాషణంలతో హొవన కార్యక్రమాన్ని తీగుళ్ల విషు శర్మ నిర్వహిస్తారని స్వరూప వివరించారు. గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే హొమంలో భక్తులు పాల్గొనాలని స్వరూప సూచించారు.

# జగిత్యాల పట్టణ బీసీ, ఎస్సి, ఎస్టీ (జాక్) ఉపాధ్యక్షునిగా..

## చేని అనిల్ పూసల నియామకం



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణం బీసీ ఎస్సి ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) ఉపాధ్యక్షునిగా చేని అనిల్ పూసల ను జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్ నియమించారు. అనంతరం మానాల కిషన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా బీసీ ఎస్సి ఎస్టీ వర్గాలు అందరు కలిసినప్పుడే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని తెలియజేశారు. అనిల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవువి ఇచ్చినందుకు అందరిని కలుపుకోనిపోతు బీసీ ఎస్సి ఎస్టీ జాక్ ను ఉధృతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పడాల శ్రీనివాస్, కార్యదర్శి సల్లూరి రాజు గౌడ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, సాగర్ గౌడ్ పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఎయిమ్సర్‌లో బోధనా నైపుణ్యాల శిక్షణ ప్రారంభం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, డిసెంబర్ 2: అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్), మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ (ఎంఈయూ) ఆధ్వర్యంలో మూడు రోజుల బేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్ (బిసిఎంఈ) కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె. అగస్టిన్ మాట్లాడుతూ "మా సంస్థలో ఇది వరుసగా 5వ బిసిఎంఈ కార్యక్రమం. నాణ్యమైన వైద్య విద్యకు సమ-ర్థవంతమైన బోధనా నైపుణ్యాలు అత్యంత కీలకం. ప్రస్తుత మెడికల్ కరికులం ఇంప్లిమెంటేషన్, బోధనా విధానాల మెరుగుదల, విద్యార్థులలో కాన్సెప్ట్ క్లారిటీ పెంపు ఇవన్నీ బిసిఎంఈ ద్వారా బలోపేతం అవుతాయి. ప్రతి మెడికల్ టీచర్ తప్పనిసరిగా ఈ ప్రోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు. కార్యక్రమానికి నోడల్ సెంటర్ వేలూరు సిఎంసి నుండి అబ్జర్వర్‌గా విచ్చేసిన ప్రొఫెసర్ డా. రమ్య మాట్లాడుతూ "ప్రస్తుత బోధన విధానాల్లో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రతి టీచర్‌కు బోధనా శైలిలో తేడాలు ఉన్నా, విద్యార్థుల అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడంలో బిసిఎంఈ ఎంతో ఉపయోగపడుతుంది. అకడమిక్ రీసర్చ్, కెరీర్ అభివృద్ధి కోసం ఈ కోర్సు అమూల్యమైనది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యారామకృష్ణన్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఎంఈయూ సభ్యులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఇంటరాక్టివ్ సెషన్స్, వర్క్‌షాపులు, గ్రూప్ యాక్టివిటీలతో శిక్షణ పొందనున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల క్లస్టర్లను పరిశీలించిన పేట జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి, నారాయణపేట,డిసెంబర్ 2 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలోని గ్రామపంచాయతీ నామినేషన్ వేసే క్లస్టర్ల కార్యాలయాలను నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం నాడు పరిశీలించారు. ఎన్నికల అధికారులను పలు సమస్యల పై అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ నామినేషన్ వేసేందుకు వచ్చినా సర్పంచ్ అభ్యర్థులను వార్డు సభ్యులను సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట మరికల్ మండల ఎంపీడీవో పృథ్వీరాజ్ , మండల ఎంపీవో పావని మరికల్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గుంటి పెరుమాండ్ల కళ్యాణం



**నేటి సాక్షి కోరుట్ల, డిసెంబర్, 02 :**కోరుట్ల శివారు లోని అతి పురాతనమైన గుంటి పెరుమాండ్లు దేవాలయంలో మార్గశిర మాస ద్వాదశి రోజున ఉదయం స్వామి మూల విరాట్టుకు ఆలయ అర్చకులు చింత సునీల్ స్వామి ఫల పంచామృత అభిషేకాదులు జరిపారు. అనంతరం లక్ష్మి నారాయణ స్వామి విగ్రహాలను ఊరేగింపుగా దగ్గర లో ఉన్న నదిలోకి తీసుకొని వెళ్లి చక్రస్నానం చేయించి కోరుట్ల పట్టణ పురోహితులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ,దేషముఖ్ ఫణింద్ర శర్మ, కుర్జి ఆదిశేషు,బ్రహ్మన్న గారి అరుణ్ శర్మ మరియు విజయ్ శర్మ ల ఆధ్వర్యంలో స్వామి అమ్మ వార్ల కళ్యాణం, స్థాపిత దేవతా హెూమం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ నెల ఐదవ తేది శుక్రవారం రోజున గుంటి పెరుమాండ్ల జాతర మహెూత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో చింత సురేష్,ప్రవీణ్, పీతాంబర్, ప్రసాద్, కొండల్ రావు మరియు కోరుట్ల పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గణాంక అధికారి చే ఆరోగ్య ఉప కేంద్రాలు తనిఖీ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 2 :** ఆరోగ్యశాఖ జిల్లా గణాంక అధికారి జార్జి ఆధ్వర్యంలో మండలంలోని పలు ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు శిశువులు లకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు గర్భవతుల్లో రక్తహీనత వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియజేసి ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు ఆయా ఉపకేంద్రాల్లో రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ని మోనా ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

- పథకాన్ని పునరుద్ధరించి ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి - ఎంపీ గురుమూర్తి




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ పశు సంపద అభివృద్ధి మిషన్ అమలు స్థితిగతులు, తిరుపతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న ప్రయోజనాలపై లోక్‌సభలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సమాధానం ఇచ్చారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రూ. 113.06 కోట్ల నిధులు కేటాయించగా, అందులో రూ. 53.53 కోట్ల నిధులు రాష్ట్రానికి విడుదలైనట్లు ఆయన తెలిపారు. తిరుపతి జిల్లాకు ప్రత్యేకంగా రూ. 5.27 కోట్ల నిధులు కేటాయించబడినట్టు సమాధానంలో పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో పథకం అమలు వివరాలను వెల్లడిస్తూ జిల్లాలో 15,553 పశువులకు బీమా చేసి రూ. 2.89 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే రైతులకు 1,463 పశుగ్రాసం మిని కిట్లు పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. పశుసంవర్ధక రంగంలో స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి అందించే కార్యక్రమంలో భాగంగా 62 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తంగా తిరుపతి జిల్లాలో రూ. 5.89 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని మంత్రి వివరించారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రయోజనాల విషయా నికొస్తే, తిరుపతి జిల్లాలో జాతీయ పశు సంపద అభివృద్ధి మిషన్ కింద 36 మంది ఎస్సీలు, 29 మంది ఎస్టీలు నేరుగా లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. అదనంగా 1,094 మంది ఎస్సీ రైతులు, 118 మంది ఎస్టీ రైతులు పరోక్షంగా ఈ పథకం కింద ప్రయోజనం పొందినట్లు వివరించారు. ఈ పథకంలో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ కోటా లేకపోయినా, రాష్ట్రాలు తమ షెడ్యూల్డ్ కుల, గిరిజన సబ్ ప్లాన్ నిధులను వినియోగించి ఈ వర్గాలకు మరిన్ని ప్రయోజనాలు అందించవచ్చని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఈ సమాదనం పై ఎంపీ గురుమూర్తి స్పందిస్తూ ఈ పథకాన్ని మళ్ళీ పునరుద్ధరిస్తూ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి సబ్ ప్లాన్ నిధుల నుండి కాకుండా ఈ పథకంలోనే ప్రత్యేకంగా నిర్దిష్ట నిధులు కేటాయించే విధానాన్ని ప్రవేశపెడితే అనేక మంది పాడి రైతులకు ప్రత్యక్ష లాభం చేకూరుతుందని ఎంపీ గురుమూర్తి కేంద్ర మంత్రికి లేఖ రాశారు. ఎస్సీ, ఎస్టీ రైతులు పశు సంపద రంగంలో ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం ప్రత్యేక జోక్యం చేసుకోవాలని ఆ లేఖలో కోరారు. పథకం అమలు నిలిచిపోవడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంపీ లేఖలో వివరించారు. ముఖ్యంగా పశు పోషణపై ఆధారపడిన ఎస్సీ, ఎస్టీ, సన్నకారు రైతులు, మహిళలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం నిలిచిపోవడంతో రైతులు తమ పశువులకు బీమా చేసుకోలేకున్నారని, తత్ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధుల వలన చనిపోయిన పశువుల స్థానంలో, కొత్తవి కొనుగోలు చేయలేక రైతులు నష్టపోతున్నారని ఎంపీ పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో పథకం అమలును వేగవంతం చేసి, రైతులకు సత్వర ప్రయోజనాలు అందేలా చూడాలని ఎంపీ కోరారు.

# కొండగట్టు ప్రమాద బాధితులకు వర్తక సంఘం చేయూత

## నగదు, బట్టలు, సామాగ్రి అందజేత



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ఛాంబర్ ఆఫ్ కామర్స్ (వర్తక సంఘం) జగిత్యాల, హెూల్సేల్ అండ్ రిటైల్ కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల డిఎస్పి రఘు చందర్ హాజరై బాధితులకు బట్టలు,వంట సామాగ్రి అందజేశారు. డీఎస్పీతో పాటు వర్తక సంఘం అధ్యక్షులు కమాటల శ్రీనివాస్, ఉటూరి నవీన్ లు, వర్తకులు బాధితులను పరామర్శించి వారికి అండగా జగిత్యాల వర్తకులు ఉంటారని అభయమిచ్చి సర్వము కోల్పోయి నిరాశ్రయులైన ఎనిమిది కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున నగదు డిఎస్పి చేతుల మీదుగా అందజేశారు. అగ్ని ప్రమాదానికి గురైన దాదాపు 30 కుటుంబాలకు ఒక లక్ష రూపాయల విలువగల బట్టలు, స్టీలు సామాగ్రి అందజేయడం జేశారు. ఈ సందర్భంగా కమాటాల శ్రీనివాస్, నవీన్ లు మాట్లాడుతూ ఇలాంటి దురదృష్టకర సంఘటన బాధాకరమైన విషయమని మాకు చేతనైన సహాయాన్ని అందజేస్తున్నామని, మేము అందజేసిన నగదు ద్వారా మళ్లీ చిరు వ్యాపారాన్ని కొనసాగించుకొని జీవితాలను ముందుకు సాగించుకునే ప్రక్రియ కు తోడ్పడాలని కోరారు. ప్రజలంతా ఆన్లైన్ వ్యాపారాలను ప్రోత్సహించకుండా స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలని, స్థానిక అవసరాలకు స్థానిక వ్యాపారులు మాత్రమే పెద్ద మనసుతో సహకరిస్తారని, కార్పొరేట్ వ్యాపార సంస్థలు లాభార్జన ధ్యేయంగా పనిచేస్తాయని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదని వారు పేర్కొన్నారు.

### ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల డివిజనల్ పోలీస్ అధికారి రఘు చందర్ మాట్లాడుతూ

జగిత్యాల వర్తక సంఘం వారు, వారి అనుబంధ భాగస్వామ్య సంఘాల సహకారంతో ఇంత పెద్ద ఎత్తున బట్టలు తదితర సామాగ్రి అందరికీ అందజేయడమే కాకుండా నగదు రూపేనా కూడా పూర్తిస్థాయిలో నిరాశ్రయులైన ఎనిమిది కుటుంబాలకు ఆర్థికంగా సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ , జగిత్యాల జిల్లా ఏజెన్సీస్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వూటూరి నవీన్, జగిత్యాల హెూల్ సేల్ అండ్ కిరాణా వర్తక సంఘ అధ్యక్షులు శీల శ్రీనివాస్, ఇత్తడి అండ్ స్టీల్ వ్యాపారుల సంఘ కార్యదర్శి ఉప్పుగండ్ల రవీందర్ , గరిపెల్లి సంపత్ కుమార్, జిల్లా రంజిత్ భోనగిరి వాసు (ఫర్టిలైజర్స్), అయిండ్ల రాజిరెడ్డి, సూర రంజిత్, కోటగిరి సంజయ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకి పక్కాగా ఇళ్ల పట్టాలు అందేలా చూడాలి





- జనసేన ఇంచార్జ్, కూటమి నాయకులు రాకతో జనసంద్రమైన అంగళ్లు..
- అంగళ్లు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పోతుల సాయినాథ్..

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: తంబళ్ళపల్లి నియోజకవర్గ పరిధిలోని కురబలకోట మండల కేంద్రమైన అంగళ్లు లోని గ్రామ సచివాలయాన్ని తంబళ్ళపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామ సచివాలయంలోని ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రతి లబ్ధిదారులకు చేకూరాలని పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకరించాలని అన్ని శాఖల అధికారులకు విన్నవించారు. పేదలందరికీ లబ్ధి చేకూరాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన గృహ నిర్మాణం కొరకు దరఖాస్తులు చేసుకున్న ప్రజలతో మమేకమయ్యారు. ఈ మేరకు వారికి వివరాలను సూచిస్తూ సచివాలయం ద్వారా ఏదైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏ అధికారి ప్రజల మాట కాదన్నారో వారి వివరాలను తమకు అందించాలని తక్షణమే అధికారిపై చర్యలు తీసుకుంటామని స్థానికులకు సాయినాథ్ తెలిపారు. అంగళ్లు పంచాయతీకి సంబంధించి గృహ నిర్మాణం లో స్థలం లేని వారికి అంగళ్లు చుట్టుపక్కల భూమిని కేటాయించాలని అన్ని విధాలుగా ప్రజలకు దగ్గరగా ఉన్నట్లు స్థలాలు కేటాయించాలని స్థలం ఉన్న వారికి అర్హులకి పక్కాగా ఇళ్ల పట్టాలు అందేలా చూడాలని సాయినాథ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
3 డిసెంబర్ 2025


# ప్రొద్దుటూరు నుండి బెంగళూరుకు వెళ్తున్న హరిత ట్రావెల్స్ బస్సు బోల్తా



- అక్కడికక్కడే మహిళా మృతి..
- మరి కొంతమంది పరిస్థితి విషమం..
- క్షతగాత్రులను వివిధ ఆసుపత్రులకు తరలింపు..

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో బస్సు ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ వరుస ప్రమాదాలతో ప్రజలు బస్సు ప్రయాణించడానికే భయపడుతున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల్లోనూ ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయి. అక్టోబర్ 24న తెల్లవారుజామున ఏపీలో కర్నూలు సమీపంలో చిన్నటేకూర వద్ద ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి 19 మంది ప్రయాణికులు సజీవ దహనమ్యారు. అలాగే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మరో 19 మంది ప్రయాణికులు దుర్మరణం చెందారు. ఇలా వరుస ప్రమాదాలతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత రెండు రోజులకు ముందు తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలోనూ రెండు బస్సులు ఢీకొని అక్కడికక్కడే సుమారు 15 మంది దాకా మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే తాజాగా పొద్దుటూరు నుండి బెంగళూరుకు వెళ్తున్న హరిత ట్రావెల్స్ బస్సు మదనపల్లి దాటగానే కర్ణాటక సరిహద్దులో ప్రమాదానికి గురయ్యింది. ఆంధ్ర - కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని శ్రీనివాసపురం తాలుకా రాయల్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచినీళ్ల కోట సమీపంలో ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఓ మహిళా ప్రయాణికురాలు అక్కడికక్కడే మృతి చెందగా మరో 10 మందికి పైగా గాయాలయ్యాయి. మంగళవారం తెల్లవారు జామున 3 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఇక, ఈ ప్రమాదంలో మరణించిన మహిళ ప్రొద్దుటూరుకు చెందిన అనితగా పోలీసులు గుర్తించారు.

### ఏపీ నుంచి బెంగుళూరు వెళ్తుండగా ఘటన..

ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడికి చేరుకున్నారు. జాతీయ రహదారి కావడంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. గాయపడిన వారిని అంబులెన్సుల ద్వారా సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. ఈ ఘటనపై రాయల్పాడు పోలీసులు కేసు నమోదు చేశారు..

# వందేళ్లు అయిన అభివృద్ధి నోచుకోని గిరి పుత్రుల గ్రామం





- గత పాలకులు.పనులు చేయకుండానే నిధులు లూటీ చేశారు
- చదువుకున్న యువకున్ని గెలిపించి గ్రామాన్ని కాపాడుకుందాం
- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 02 :** కొమురం భీం జిల్లా కాగజ్నగర్ మండలంలో కూత దూరంలో దరిగాం గ్రామాన్ని గత పాలకులు దారుణంగా దోచుకున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఈ గ్రామం వందేళ్ల నుండి ఉన్నా, ఇప్పటివరకు రోడ్డు లేదని మౌళిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. సర్పంచ్ గా గెలిచినా ఆదివా సులను మోసం చేసి వారి సంతకాలు పట్టించుకోని నిధుల్ని లూటీ చేశారని మండిపడ్డారు.ఈ రోజు దరిగాం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిని ఖరారు చేశారు.అందరూ చదువుకున్న అభ్యర్థిని గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో కేసిఆర్ పల్లెప్రకృతి వనం ఏర్పాటు చేసి గ్రామాన్ని పచ్చదనం చేయాలని ఆలోచన చేస్తే,ఇక్కడ మాత్రం దట్టమైన అడవిలో కేవలం బోర్డు పెట్టి,ఒక్క మొక్క కూడా నాటకుండా బిల్లులు లూటీ చేశారన్నారు.అంగన్ వాడీ కేంద్రం ఉన్నా టీచర్ రావడం లేదని, పిల్లలకు చదువు చెప్పే నాథుడే లేడని ఆరోపించారు. సర్పంచ్ గా గెలిచిన ఆదివాసులను నామ మాత్రులను చేసి,వారి పేరిట వచ్చే అన్ని పనులను వారికే తెలియకుండానే మోసం చేశారన్నారు. ఈ గ్రామం నిధులతో బయటి వ్యక్తులు బాగుపడ్డారని కనీసం లక్ష రూపాయల పని కూడా అక్కడ పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు పాము కరిచినా,గర్భిణీ స్త్రీలు పురిటి నొప్పులతో బాధపడినా,ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ప్రాణాన్ని కాపాడుకోవడానికి కాగజ్ నగర్ చేరే లోపు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.45 ఏళ్లుగా పాలించిన పాలకులకు కనీసం ఈ గ్రామానికి వెళ్లడానికి బ్రిడ్జి నిర్మించేందుకు కూడా మనస్సు రాలేదని,ఇలాంటి దుర్మార్గులను మరోసారి గెలిపించుకుంటే ఊరినే అమ్మేస్తారంటూ మండిపడ్డారు. గ్రామానికి వెళ్లడానికి నిర్మించిన బ్రిడ్జి అవినీతి అక్రమాల వల్ల కనీసం రెండేళ్లు కూడా నిలువకుండానే కుంగిపోయిందన్నారు. ఐటిడిఎ అధికారులు జిల్లా అధికారులు ఒక్కరు కూడా ఆ గ్రామానికి వచ్చి వారి పరిస్థితిని చూడడం లేదని వాపోయారు.వచ్చే ఎన్నికల్లో తాము బలపరిచిన అభ్యర్థిని నిలబెడితే దరిగాం గ్రామానికి రోడ్డు సౌకర్యం,సెల్ ఫోన్ నెట్ వర్క్ సౌకర్యం ,పిల్లలు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మాటిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఇతర పార్టీల నాయకులు వచ్చి డబ్బు పంచినా,మద్యం పంపిణీ చేసినా,దేవుళ్ల మీద ఒట్లు వేసి ప్రమాణం చేసినా నమ్మొద్దన్నారు. తమ అభ్యర్థి కన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, కాగజ్ నగర్ మండల నాయకులు మిన్హాజ్, తన్నీరు పోచం, మహమూద్, వాసు, బాబర్, సలీం, హనుమంతు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తన నియోజకవర్గంలో పెత్తం దారి వ్యవస్థ ఎక్కువైంది



- తాను ఎమ్మెల్యేగా ఉన్నా తనకు గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని కోనేటి ఆదిమూలం తీవ్ర ఆగ్రహం..
- పెద్దిరెడ్డిని కాదని ఎదిరించి బయటొచ్చా..
- టీడీపీ లోను అదే పరిస్థితా..!
- ఇంకో రెడ్డిని తెచ్చి నా మీద పెడుతారా..
- చంద్రబాబు వద్దే తేల్చుకుంటా..

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: తన నియోజకవర్గంలో పెత్తం దారి వ్యవస్థ ఎక్కువైందంటూ సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ఆవేదన వ్యక్తం చేశారు. సత్యవేడు నియోజకవర్గంలో పెత్తందారీ పెత్తనం బాగా పెరిగిపోయిందని తాను ఎమ్మెల్యేగా ఉన్నా కూడా తనకు గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చిందులు వేశారు. నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల ప్రవర్తనపై మండిపడ్డ ఆయన త్వరలోనే ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. నియంత్రణ ధోరణి నాకిష్టం లేదని అందుకే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎదిరించి బయటోచ్చానని టీడీపీ లో కూడా ఇలాగే వ్యవహరిస్తున్నారని కోనేటి ఆదిమూలం మండిపడ్డారు. ఇప్పుడు నాపై మరొక రెడ్డిని తెచ్చి నామీద పెట్టాలా అంటూ అదిమూలం అసహనం వ్యక్తం చేశారు. తనను పట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని కోనేటి ఆదిమూలం ఆరోపించారు. చిన్నచిన్న విషయాలు సీఎం చంద్రబాబుకు కూడా తెలియడం లేదు. ఈ వ్యవహారం మొత్తాన్ని సీఎం వద్ద వివరంగా చెబుతానన్నారు. ప్రోటోకాల్‌ను పట్టించుకోవడం లేదని ఈ విషయంలో ఇప్పటికే ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేశానని ఆదిమూలం అన్నారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఎలా పెన్షన్లు ఇవ్వడానికి వెళ్తున్నాడని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనొచ్చు. కానీ ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారని ఆయన ప్రశ్నించారు. అసలు, ప్రజా దర్బార్ నేను పెడితే నువ్వేలా పెడుతావని మండిపడ్డారు. తన స్థానంలో పార్టీ కో ఆర్డినేటర్ వ్యవహరిస్తుండటంపై ఆదిమూలం అసహనం వ్యక్తం చేశారు. ప్రజా దర్బార్ పెట్టేది నేను. ఆయనకు ఆ అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. సురుటుపల్లి ఆలయంలోనూ నాకు గౌరవం ఇవ్వలేదని సురుటుపల్లి చైర్మన్‌గా ఒక బియ్యం దొంగని నియమించారని ఆరోపించారు. ఈ నియామకంపై కూడా త్వరలోనే సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తానని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో చెరువు కొట్టిన ప్రాంతాల్లో ప్రజలకు ఆశించినంత సహాయం అందడం లేదని ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని కోనేటి ఆదిమూలం తెలిపారు..

# జగిత్యాల ఆక్సిజన్ హాస్పిటల్ లో బ్రెయిన్ శస్త్ర చికిత్స విజయవంతం



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణంలోని ఆక్సిజన్ హాస్పిటల్ ఎమర్జెన్సీ బ్రెయిన్ శస్త్ర చికిత్స జరిగి పేషెంట్ పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు. నవంబర్ 16వ తేదీన అపస్మారక స్థితిలో ఉన్న చల్గల్ గ్రామానికి చెందిన ఓ పేషెంట్ ను జగిత్యాల ఆక్సిజన్ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. వైద్య పరీక్షల అనంతరం సెరెబెల్లర్ హేమరేజ్ ( మెదడులో రక్తస్రావం గడ్డ కట్టడం )తో బాధపడుతున్నట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఎమర్జెన్సీ కేస్ కావడంతో కరీంనగర్ కు చెందిన న్యూరో సర్జన్ డాక్టర్ హనుమా నాయక్, అనస్థీషియా స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రెయిన్ శస్త్ర చికిత్స నిర్వహించారు. నాలుగు రోజులు వెంటిలేటర్ పై ఉన్న పేషెంట్ పూర్తిగా కోల్కున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా అనస్తీసియా స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మూడు గంటల పాటు చేసిన ఆపరేషన్ సక్సెస్ అయినట్లు తెలిపారు. ఇలాంటి క్రిటికల్ కేసుల్లో రికవరీ శాతం చాలా తక్కువగా ఉంటుందని అయితే తమ హాస్పిటల్లో ఆపరేషన్ జరిగి పేషెంట్ విజయవంతంగా రికవరీ అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టు మొహమ్మద్ అలీని పరామర్శించిన...

మహమ్మద్ ముజాహిద్



**నేటి సాక్షి - కోరుట్ల :** గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మైనారిటీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ అలీ నీ ఈ రోజు సమాజ్ వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ పరామర్శించారు. ఆస్పత్రికి వెళ్లి మొహమ్మద్ అలీ ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి వివరంగా తెలుసుకున్నారు. మహమ్మద్ ముజాహిద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. జర్నలిస్టుల ఆరోగ్యం మరియు భద్రతను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా చూడాలని కోరారు. అలీ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని చెప్పారు. మీడియా వర్గాలు సమాజానికి చేస్తున్న సేవలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు.

# డీసీసీ అధ్యక్ష నియామక పత్రం అందుకున్న నందయ్యా



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో మంగళవారం టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం జరుగగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య పాల్గొన్నారు.ఈ మేరకు జగిత్యాల డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన గాజంగి నందయ్యాకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, సీ ఎం లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్షులు కృషి చేయాలని మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు తొందర్లోనే పూర్తిస్థాయిలో నియమించాలని రాబోవు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా డిసిసి అధ్యక్షులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపిచ్చారు.

# పేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**పేట ఎస్పీ డాక్టర్ వినీత్.....**



**నేటి సాక్షి, నారాయణపేట, డిసెంబర్ 2 :** ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా లిఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉ ంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ డిసెంబర్ 31వ తేది వరకు అమల్లో ఉ న్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉ ల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# చిట్టి తల్లి పై జగన్ మామయ్య ప్రేమాభిమానాలు..



- జగన్ ను చూసిన ఆనందంలో చిన్నారి ముసి ముసి నవ్వులు..
- మురిపెంతో ముద్దాడి దీవించిన - ఏపీ మాజీ సీఎం

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మరోసారి తన సింప్లిసిటీ నిరూపించుకున్నారు. ఓ చిన్నారికి వైఎస్ జగన్ చెప్పు అందించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ఈ ఘటన గన్నవరం ఎయిర్‌పోర్టులో జరిగింది. తాజాగా మంగళవారం వైయస్ జగన్ ప్రత్యేక హెలికాప్టర్ లో బెంగళూరు నుండి గన్నవరంకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు నుండి వైయస్ జగన్ వెలుపలకి వస్తున్న క్రమంలో ఓ చిన్నారి పట్ల ఆయన చూపించిన ప్రేమాభిమానం నెట్టింట వైరలవుతుంది. గన్నవరం ఎయిర్‌పోర్టులో జగన్‌ను చూసేందకు ఓ వ్యక్తి తన భార్యతో పాటు వాళ్ల చిన్న పాపతో కలిసొచ్చారు. ఆ పాప చెప్పు కాలి నుంచి జారి కింద పడింది. అటు వైపు వెళుతున్న జగన్ అది గమనించి పాప వద్దకు వచ్చి పాపను మురిపెంతో ముద్దాడి పాప చెప్పును అందించి ఆ చిన్నారిని ఆప్యాయంగా స్పృశించారు. త ద్వారా పిల్లల పట్ల ఆయనకుండే ప్రేమ, ఆప్యాయతను మరో సారి ర- ుజువయింది. ఈ ఘటనను చూసిన పలువురు ప్రయాణికులు, సిబ్బంది తమ ఫోన్లలో ఆ క్షణాలను బంధించారు. అదిప్పుడు బాగా వైరలవుతోంది. వైఎస్ జగన్ ఏం చేసినా సోషల్ మీడియాలో ఇట్టే వైరల్ అయి- ుపోతుంటుంది. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సింప్లిసిటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తనను కలిసేందుకు వచ్చే చిన్నారులు, మహిళలు, వృద్ధులను ఆయన ఎంత ఆప్యాయంగా పలకరిస్తారో అందరికీ తెలిసిందే. నవ్వుతూ పలకరిస్తూ వారి కష్టాలను తెలుసుకుని అండగా నిలిచిన అనేక ఘటనలు గతంలోను చూశాం. అయితే తాజాగా అలాంటిదే మరో ఘటన జరిగింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓ చిన్నారికి చెప్పు అందించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఘటన గన్నవరం విమానాశ్రయంలో చోటుచేసుకుంది. ఓ చిన్నారి పట్ల వైఎస్ జగన్ చూపించిన ప్రేమ, ఆప్యాయత సోషల్ మీడియాలో వైరలవుతోంది. గన్నవరం ఎయిర్‌పోర్టులో వైఎస్ జగన్‌ను చూసేందుకు ఓ చిన్నారి తండ్రితో కలిసొచ్చింది. ఆబాలిక తండ్రి ఆమెను ఎత్తుకుని దూరం నుంచి వైఎస్ జగన్‌ను చూపిస్తున్నారు. ఈ సమయంలో పాప కాలికి వేసుకున్న చెప్పు కింద పడిపోయింది. ఈ విషయాన్ని గమనించిన వైఎస్ జగన్ వెంటనే అక్కడకు చేరుకున్నారు. కింద పడిన చెప్పును తీసి పాప తండ్రి చేతికి అందజేశారు. అనంతరం ఆప్యాయంగా పలకలరించారు. ప్రస్తుతం నెట్టింట వైరలవుతోంది. దీంతో మాజీ సీఎం అయినప్పటికీ వైఎస్ జగన్ సింప్లిసిటీ సూపర్ అని నెటిజనం కొనియాడుతున్నారు..

# మాటలాగారడితో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం

- పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు చెల్లించకుండా వైఎస్సార్సీపీ పై నిందలా:చెంగల్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు దగాకు గురవుతున్నారని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు విద్యారంగ ద్రోహులు చరిత్రపుటల్లోని నిలిచారంటూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు చెంగల్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజులు చెల్లించలేక పోవడంతో విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారన్నారు. మాజీ సీఎం వైఎస్.జగన్ ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ రూపంలో రూ.4వేల కోట్లు ఫీజులు చెల్లించాడని ఆయన గుర్తు చేశారు. అంతకముందు చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనూ రూ.1,882 కోట్లు విద్యార్థులకు బకాయిలు పెట్టారని, జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని కూడా అందించిన ఘటన వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. 18 నెలల చంద్రబాబు పాలనలో ఇప్పటి వరకు 8 త్రైమాసిక ఫీజులు బకాయిలు ఉన్నారని, సుమారు రూ.7,200 కోట్ల మేరకు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెలగాటమాడుతున్నారని మండిపడ్డాడు. ఫీజులను చెల్లించడం చేతకాకుండా ఆ బకాయిలన్నీ గత ప్రభుత్వ బకాయిలంటూ లోకేష్ బుకాయించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్, హాస్టల్ మెస్ బిల్లులు చెల్లించకుండా పెండింగ్ ఉంచడంతో అవి కొండల్లా పేరుకు పోతున్నాయన్నారు. దీంతో విద్యార్థులకు చదువుతోపాటు భోజనం కూడా దక్కని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం స్త్రశారు. ఫీజు చెల్లించాలంటూ కళాశాల యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిళ్లకు పాల్పడటంతో తీవ్ర మనోవేదనకు లోనవుతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టేలా ఈ చంద్రబాబు సర్కారు పన్నాగం పన్నుతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో బిల్లులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్న మంత్రి లోకేష్ విద్యార్థులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, రూ.1,882కోట్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్నాయని నిరూపించగలవా అంటూ ఆయన సవాల్ విసిరారు. విద్యార్థులకు అండగా నిలవాల్సిన సర్కారు, చేసిన తప్పులను గత ప్రభుత్వాలపై రుద్దుతూ ఎన్ని రోజులు రాజకీయాలు చేస్తాయంటూ అసహనం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్ గారడి మాటలు మాని, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.

# అమృతాభిషేకాలతో ప్రారంభమైన పండుగ వేడుకలు

- వైభవంగా గుంటి పెరుమాండ్ల కళ్యాణం
- భక్తజన సందోహం



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**కోరుట్ల పట్టణ శివారులోని అతి పురాతన 'గుంటి పెరుమాండ్ల' దేవాలయంలో మార్గశిర మాస ద్వాదశి సందర్భంగా స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు చింత సునీల్ స్వామి ఆధ్వర్యంలో స్వామి మూలవిరాట్టుకు ఫల-పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు.

**చక్రస్నానం- ఊరేగింపుగా స్వామివారి విగ్రహాలు**

అభిషేకోత్సవాల అనంతరం లక్ష్మీ-నారాయణ స్వామి విగ్రహాలను భక్తుల నడుమ ఊరేగింపుగా సమీప నదికి తీసుకెళ్లి చక్రస్నానం చేయించారు. కోరుట్ల పురోహితులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, దేషముఖ్ ఫణీంద్ర శర్మ, కుర్జి ఆదిశేషు, బ్రహ్మన్న గారి అరుణ్ శర్మ, విజయ్ శర్మల ఆధ్వర్యంలో స్వామి-అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం, స్థాపిత దేవతా హెూమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

**జాతర మహోత్సవం ఐదో తేదీన**

ఈ నెల 5వ తేదీ శుక్రవారం గుంటి పెరుమాండ్ల జాతర మహోత్సవం జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత సురేష్, ప్రవీణ్, పీతాంబర్, ప్రసాద్, కొండ్రలావు తదితరులు అలాగే కోరుట్ల పరిసర గ్రామాల భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయదరఖాస్తులు ఆహ్వానం

**మండల విద్యాశాఖాధికారులు**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రామచంద్రాపురం మండలంలోని సొరకాయల పాల్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న సాంఘిక శాస్త్ర సబ్జెక్టు తాత్కాలికంగా బోధనకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు మార్కొండయ్య నాయుడు, జయవేలు తెలిపారు. మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో వారు విలేకరులతో మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర సబ్జెక్ట్ బోధన చేయటానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల 4వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులను ఎంఈఓ కార్యాలయానికి అందించాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు గౌరవ భృతి నెలకు రూ.12,500 చెల్లించనున్నట్లు చెప్పారు. వీరు ఈనెల 8వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే నెల 7వ తేదీ వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. సంప్రదించాల్సిన మొబైల్ నెంబర్ 8523889992

# వైయస్సార్సీపి నాయకుడిని పరామర్శించిన...

**వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు స్కైలా**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శ్రీ రంగరాజపురం : శ్రీరంగరాజపురం మండలం 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవిందరెడ్డి అనారోగ్యానికి గురయ్యారు. సమాచారం అందుకున్న వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు స్కైలా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సామ్రాజ్ గోవింద్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం వివరాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతి నాయకుడు కార్యకర్తకు అండగా ఉంటుందని, ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని గోవింద్ రెడ్డికి భరోసా కల్పించారు. అనంతరం ఆరోగ్యం మెరుగుపడేందుకు పండ్లు అందించారు. వారి వెంట జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శేషాద్రి, సీనియర్ నాయకుడు లోకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జార్జియా - భారత్ ద్వైపాక్షిక చర్చల్లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నేటి సాక్షి 02 నంద్యాల :** భారత్ - జార్జియా దేశాల మధ్య న్యూ ఢిల్లీలో మంగళవారం లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వంలో జార్జియా ప్రతినిధి బృందంతో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. జార్జియా ప్రతినిధుల బృందానికి భారత్ తరుపున నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బృందం స్వాగతం పలికారు. జార్జియా షల్వా పాపువాష్విలి పార్లమెంటు ఛైర్మన్, ఆయన ప్రతినిధి బృందం భారతదేశానికి వచ్చారు. రెండు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక చర్చలలో కూడా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. చర్చల అనంతరం భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జార్జియా ప్రతినిధులతో కలిసి లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, భారత ప్రతినిధులు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు కూడా భోజనానికి హాజరయ్యారు. ఈ ద్వైపాక్షిక చర్చలు భారత్, జార్జియా దేశాల సంబంధం భలోపేతం, ఉమ్మడి ప్రజాస్వామ్యం, విలువలు, సమీప భవిష్యత్ లో భారత్ - జార్జియా దేశాల పార్లమెంటరీ స్నేహ సమూహాన్ని ఏర్పాటుకు, విస్తరిస్తున్న పార్లమెంటరీ భలోపేతకు ఈ ద్వైపాక్షిక చర్చలు దోహదపడుతాయన్న నమ్మకాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు.

# దొంగల మర్రి చెక్‌పోస్ట్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ



- **సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కట్టుదిట్టమైన వాహన తనిఖీలు**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు భారీగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈనేపథ్యంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కొడిమ్యాల్ మండలంలోని దొంగల మర్రి చెక్‌పోస్ట్‌ను మంగళవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఎలాంటి సడలింపులు లేకుండా అన్ని చెక్‌పోస్టులను పకడ్బందీగా నడిపించాలని సిబ్బందికి సూచించారు.

### ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై కఠిన చర్యలు

తనిఖీ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత నగదు, మద్యం, ఉచిత సరుకులు వంటి ప్రలోభాలపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. అక్రమంగా డబ్బు, మద్యం లేదా వస్తువులు తరలిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన పత్రాలు లేకుండా భారీ మొత్తంలో నగదు తీసుకెళ్తే సీజ్ చేయడం తప్పదన్నారు. అత్యవసర అవసరాలకు క్యాష్ ఉంటే బిల్లులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు.

### ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

చెక్‌పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందికి ఎస్పీ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద రవాణాపై సున్నా సహనంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఎస్పీతో పాటు మల్యాల సీఐ రవి, ఎస్ఐ సందీప్, చెక్‌పోస్ట్ సిబ్బంది పర్యవేక్షణలో పాల్గొన్నారు.

# వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పంచుకోవద్దు



- **రాష్ట్రవ్యాప్తంగా ' Fraud Ka Full Stop సైబర్ అవగాహన కార్యక్రమానికి శ్రీకారం**
- **సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత : డీజీపీ శివధర్ రెడ్డి**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో 'Fraud Ka Full Stop పేరుతో సైబర్ నేరాల నివారణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని TGICC ఆడిటోరియమ్ నుండి వర్చువల్‌గా ప్రారంభించారు. వేగంగా మారుతున్న డిజిటల్ ప్రపంచంలో ప్రజలు తప్పనిసరిగా అనుసరించాల్సిన భద్రతా ప్రమాణాలను తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా డీజీపీ పేర్కొన్నారు.

### 'సైబర్ అవగాహన ప్రతి ఇంటికి చేరాలి' :డీజీపీ

డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, రోజురోజుకు ఆధునాతన పద్ధతుల్లో సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ డిజిటల్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. యువత, విద్యార్థులు మోసపూరిత లింకులు, నకిలీ ఉద్యోగ నోటిఫికేషన్లు, మనీ ట్రాన్స్‌ఫర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్, ప్రతి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలని డీజీపీ అధికారులు ఆదేశించారు. కార్యక్రమం కోసం TGCSB రూపొందించిన పోస్టర్లు, వీడియోలు, ఆడియో క్లిప్‌లను అధికారికంగా విడుదల చేశారు.

### 'సైబర్ భద్రత మన చేతుల్లోనే ఉంది' : ఎస్పీ అశోక్ కుమార్

ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, అనుమానాస్పద లింకులు, OTP లు, బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఫోటోలు, వ్యక్తిగత విషయాలు పంచుకోవడం ద్వారా సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కి కాల్ చేయాలి. ఆలస్యం చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశం తగ్గిపోతుందని ఎస్పీ సూచించారు. విద్యార్థులు నేర్చుకున్న విషయాలను ఇంటిలో పెద్దలు, చిన్నవారికి చెప్పడం ద్వారా సైబర్ అవగాహన విస్తరించాలని అన్నారు. ఉపాధ్యాయులు కూడా ఈ ప్రచారంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు.

### పోస్టర్ ఆవిష్కరణ- ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు

Fraud Ka Full Stop అవగాహన కార్యక్రమంలో భాగంగా రూపొందించిన పోస్టర్‌ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించగా, విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహనతో ముందుకు సాగేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, సైబర్ క్రైమ్ ఎస్ఐలు కృష్ణ, దినేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పలు సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ సమీక్ష సమావేశం




- **ఈ సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంచార్జి మినిస్టర్ మరియూ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ .**
- **జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని .**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**చంద్రగిరి నియోజకవర్గంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ సమీక్ష సమావేశం ముందుంచారు. ఇందులో భాగంగా గత వైసీపి ప్రభుత్వం జగనన్న కాలనీలలో ఇచ్చిన ఇంటి పట్టాలకు .... లబ్ధిదారుల చేతికి పట్టాలు అందజేశారే గాని వారికి స్థలాలు చూపించలేదు. ముఖ్యంగా చిందేపల్లి మరియు ఇతర మండలాలలో రాష్ట్ర పండగ దినోత్సవాల్లో భాగంగా విజయవాడ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు ఎలా నిర్వహిస్తారో... అలాగే తిరుపతిలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి మాస్టర్ ప్లాన్ అప్రోచ్ రోడ్స్ త్వరితగతిన పూర్తి చేయాలని మరియు తిరుపతి చుట్టుపక్కల ఉన్న పాడిపేట , తనపల్లి, రామాపురం బ్రిడ్జిలను పూర్తి చేయాలని కోరారు. తిరుపతి గ్రామీణ మండలంలోని తుమ్మలగుంట, అవిలాల, పేరూరు, పరిసర ప్రాంతాలలో ఉన్న మఠం భూములను తిరుమల తిరుపతి దేవస్థానమునకు లీజు ప్రతిపాదికన అందజేసి సదరు ఆదాయమును మఠం వారికి అందజేయవలసిందిగా కోరారు. చంద్రగిరి నియోజ కవర్గంలోని పాకాల, చిన్నగొట్టిగల్లు మరియు తిరుపతి గ్రామీణ మండలాలలో పెరికబలిజ కులస్తులకు క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఇవ్వనందున సదరు సర్టిఫికెట్స్ ను మంజూరు చేయవలసిందిగా గౌరవ మంత్రివర్యులకు జిల్లా కలెక్టర్ గారికి తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో తిరుపతి గ్రామీణ మండలానికి సంబంధించిన చెర్లోపల్లి మరియు మంగళం నందు సరికొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయవలసిందిగా గౌరవ మంత్రివర్యులు జిల్లా ఎస్పీ ని కోరడమైనది. నియోజకవర్గంలోని ఇళ్ల స్థలాలు లేని పేద ప్రజలకు రామచంద్రపురం మండలం సర్వేనెంబర్ 28 మరియు 96 నందు 200 ఎకరాలలో సుమారు 7000 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ని కోరడమైనది. అలాగే చంద్రగిరి నియోజకవర్గంలోని గ్రామీణ మండలాలు ఆయన చిన్నగొట్టిగల్లు, పాకాల మరియు యర్రావారిపాలెం మండలాలలో పరిశ్రమలు, కళాశాలలు , గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. వ్యవసాయ పరంగా నియోజకవర్గంలో పాకాల రామచంద్రపురం , చిన్నగొట్టిగల్లు మండలాలలో యూరియా కొరత ఉందని పశువులకు దానా సరిపోవడం లేదని అందుకు అనుగుణంగా ఫీడ్ బ్యాగ్స్ సరఫరా పెంచాలని, ఈ క్రాప్ బుకింగ్ చేసుకునేదానికి రైతులకు మరికొంత సమయం పెంచాలని ఏనుగుల దాడిలో మరియు తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలని కోరారు. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం కింద అందిస్తున్న గోకులం షెడ్ గ్రామీణ మండలాలలో రైతులకు చాలా లాభదాయకంగా మరియు ఉపయోగకరంగా ఉందని రైతులు తెలియజేశారని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారని గౌరవ ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా మండలాలకు మరికొన్ని గోకులం షెడ్లు పరిమితిలేకుండా ఇవ్వాలని కోరారు. విద్యుత్ శాఖకు సంబంధించి పాకాల మండలంలో ఇటీవల విద్యుత్ ఘాతంలో మరణించిన దామలచెరువు వ్యక్తికి ఇప్పటివరకు విద్యుత్ శాఖ తరపున కాంపెన్సేషన్ అందలేదని ఎస్ ఈ ఎలక్ట్రిసిటీ వారికి తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీపం పథకం గ్రామీణ మండలాలలో అవగాహన లేక చాలామంది లబ్ధిదారులు లబ్ధి పొందలేక ఉన్నారని అటువంటి వారికి గ్రామ సచివాలయాల ద్వారా గ్రామ రెవెన్యూ అధికారుల ద్వారా అవగాహన సదస్సులు ఏర్పరిచి వారికి ఇ కె వై సి చేయించి ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు జిల్లా సివిల్ సప్లై అధికారి వారిని కోరడమైనది. తిరుపతి గ్రామీణ మండలంలోని తుమ్మలగుంట లో ఉన్న తుడా క్రికెట్ స్టేడియం మరియు జిమ్ ను ప్రభుత్వానికి హ్యాండ్ ఓవర్ చేయవలసిందిగా కోరారు. రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి దామల చెరువు మంగళంపేట రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్&బి ఎస్.ఈ ని కోరడమైనది ఇరిగేషన్ శాఖకు సంబంధించి చంద్రగిరి నియోజకవర్గంలో 593 చెరువులు ఉండగా అందులో 33 చెరువులు ప్రమాద స్థాయిలో ఉన్నాయని వాటిని ఎఫ్డిఆర్ స్కీం లో పెట్టి మరమ్మత్తులు చేయించాలని గౌరవ జిల్లా కలెక్టర్ ని కోరడమైనది అందుకు జిల్లా కలెక్టర్ గారు స్పందిస్తూ తప్పకుండా చేయిస్తామని తెలిపారు. అంతేకాకుండా పేరూరు చెరువులో ఉన్న నీటిని గ్రావిటీ పంప్స్ ద్వారా తుమ్మలగుంట మీదుగా అవిలాల చెరువులోకి అనుసంధానం చేయాలని కోరారు. ఖనిజ వనరుల శాఖకు సంబంధించి చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో భాగంగా వాడుతున్న గ్రావెల్ కు సదరు శాఖ నుంచి డి.పి అనుమతులు ఇప్పించవలసిందిగా సదురు శాఖ ఏడిని కోరడమైనది.

# ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్

**వేంపెంట గ్రామ ఎ.చిన్న లక్ష్మన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించి, సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరఫున 5వేలు ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ**



**నేటి సాక్షి 02 పాములపాడు :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎర్రసాని చిన్న లక్ష్మన్న(70) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ ఆయన పార్తివదేహానికి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె అంతర్జాతీయ సమాజసేవకుడు & హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరఫున ఆయన కుటుంబానికి 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలని, మీ కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా వుంటామని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ భరోసా ఇచ్చారు. ఈ విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఆయన కుటుంబానికి సంతాపాన్ని, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, సుబ్బారావు, జీవన్న, సుబ్బరాయుడు, ఎల్లసుబ్బుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల మినహాయింపుకు డీపీఓకు ఎస్టీయూ వినతి



**నేటి సాక్షి, కరీంనగర్ :** పంచాయితీ ఎన్నికల విధుల్లో అంగవైకల్యం వారికి, గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, జనవరి 2026 వరకు పదవి విరమణ చేయనున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని జిల్లా పంచాయితీ అధికారి ఏఓకు ఎస్టీయూ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. స్పందించిన అధికారి తప్పకుండా పై విషయాలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల ఉత్తర్వులు పొందిన పైన పేర్కొన్న వారు స్వయంగా నేరుగా జిల్లా పంచాయితీ అధికారులను కలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిన్నింటి తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్‌కుమార్, ఉపాధ్యక్షుడు దాసరి సుభాష్, నాయకులు శీనివాస్ పాల్గొన్నారు.

# డిసెంబర్ 7న అల్లం కిరణ్ మెమోరియల్ సైన్స్ టాలెంట్ టెస్ట్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఈనెల డిసెంబర్ 7న అల్లం కిరణ్ మెమోరియల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 6,7,8, 9 10వ తరగతి విద్యార్థు లకు గణితం, భౌతికశాస్త్రము రసాయనశాస్త్ర సబ్జెక్టులలో తరగతుల వారీగా పరీక్ష నిర్వహించడం జరుగు తుందని, డిసెంబర్ 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు లోటస్ హై స్కూల్ బైపాస్ నందు పేరు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈనెల 7వ తేదీ ఉదయం 10:00 నుండి 11:30 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, మొత్తం 60 ప్రశ్నలకు మార్కులు ఉంటాయని తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనడానికి ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించ అవసరం లేదని, ప్రతి పాఠశాల నుండి తరగతికి 5 మంది విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందని వివరాలకు, వివరాలకు 9848239275 ఫోన్ చేసి తెలుసుకోవాలని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బిజెపి నుండి బిఆర్ఎస్ లో భారీ చేరికలు



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 02 :** కొమరం భీం ఆసిఫాబాద్ సిర్పూర్ టి మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు భారీగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు గతంలో కోనేరు కోనప్ప.తమ గ్రామ అభివృద్ధికి కృషి చేశారని ఆయన నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా వెంకట్రావుపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దంద్రే యోగిదాస్ ను గెలిపించాలని కోనేరు కోనప్ప. పిలుపునిచ్చారు వారికి సాధారణంగా కండువా కప్పి పార్టీలో ఆహ్వానించినారు

## పేదలకు ఆరోగ్య భద్రతకు అండగా సీఎంఆర్ఎఫ్

**63 మందికి రూ.30 లక్షల చెక్కులు అందించిన ఎమ్మెల్యే ఏలూరి**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (పర్చూరు) :** పేదలకు చికిత్స అనే మాట బరువయ్యే ఈ రోజుల్లో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్ ) భారీ ఆదరణగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, గుంటూరు టీడీపీ సీనియర్ నేత గల్లా రామచంద్రరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన 63 మంది లబ్ధిదారులకు రూ. 30 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గల్లా రామచంద్రరావుతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమం పైనే ప్రధాన దృష్టి పెట్టిన ప్రభుత్వం, వైద్యం కోసం ఇబ్బంది పడే కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో 2014 - 19 కాలంలో 10 కోట్ల సీఎం సహాయనిధి అందిస్తే ఈ 14 నెలల్లో రూ. 10,40,28,859 విలువైన సీఎంఆర్ఎఫ్ సహాయం అందించటం ప్రభుత్వ సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి మనిషి ప్రాణం విలువైనదని ,డబ్బు లేక చికిత్స ఆగిపోవడం మా ప్రభుత్వం అసలు సహించదన్నారు. అత్యవసర ఆరోగ్య సేవలు అందించడంలో సీఎంఆర్ఎఫ్ అమూల్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

### వైసీపీ హయాంలో పేదలకు ఆరోగ్య భద్రత కరువు

ఆరోగ్య భద్రత అందరికీ చేరాలనే ప్రభుత్వ ధ్యేయం అని, వైసీపీ పాలనలో సీఎంఆర్ఎఫ్ నిరాదరణకు గురైందన్నారు. వైద్యం ఖర్చులను భరించలేని పేదల కోసం కీలకంగా ఉపయోగపడే ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) గత ప్రభుత్వ కాలంలో ప్రజలకు అందుబాటులో లేకపోవడం, కనీసం వైసిపి కార్యకర్తలకు సైతం సీఎంఆర్ ఎఫ్ అందించలేని పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం పని చేసిందన్నారు. వైద్య చికిత్స కోసం నెలల తరబడి ఎదురు చూసిన వృద్ధులు, అత్యవసర శస్త్రచికిత్సలకు డబ్బులు లేక ఇబ్బంది పడ్డ కుటుంబాలు అనేకం అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు శ్రీహరి, శ్రీహరి, నాయుడు హనుమంతరావు, రంగయ్య చౌదరి, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## యద్దనపూడి రెవిన్యూ కార్యాలయం తనిఖీ: ఆర్డిఓ గ్లోరియా



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (యద్దనపూడి) :** రెవిన్యూ పరమైన సమస్యలను ప్రజలు తెలిపినప్పుడు తక్షణమే సమస్యలు పరిష్కరించి రెవెన్యూ శాఖ పై ప్రజలలో మరింత నమ్మకం పెంచాలని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అన్నారు. బాపట్ల జిల్లా యద్దనపూడి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామస్థాయిలో వీఆర్వోలు, ఆర్ఐ, తహశీల్దార్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని ఆమె సూచనలు చేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

- **7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండో విడత నామినేషన్ల స్వీకరణ ముగింపు**
- **చట్టబద్ధంగా, ఇబ్బందుల్లేకుండా నామినేషన్లు స్వీకరించాలని సూచనలు**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ మంగళవారంతో ముగిసింది. రాయికల్ మండలంలోని వడ్డె లింగాపూర్, కొత్తపేట, అల్లీపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. గెజిట్ రిజర్వేషన్ వివరాలు నోటీసు బోర్డులపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా, ఇప్పటి వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయన్న అంశాలపై సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ వివరాలు సేకరించారు.

### నామినేషన్ల పరిశీలన, రికార్డు నిర్వహణ పైన దృష్టి

నామినేషన్ దరఖాస్తులు తీసుకున్న వారి వివరాలు రిజిస్టర్‌లో స్పష్టంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన రిపోర్టులు సకాలంలో జిల్లా కేంద్రానికి పంపాలని ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలు వంటి అంశాలపై ఆయన పలు సూచనలు చేస్తూ, ప్రతి కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని, అధికారులు అభ్యర్థులకు అనుకూల వాతావరణం కల్పించాలన్నారు.

### పోలింగ్ షెడ్యూల్ స్పష్టం- ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నామినేషన్ ప్రక్రియను చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించగా, డిసెంబర్ 3న పరిశీలన జరగనుంది. డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276 వార్డుల్లో డిసెంబర్ 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం




- **సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు.**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** పోరాటాల ద్వారానే అన్నీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు స్పష్టం చేశారు . మంగళవారం మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిపిఐ పార్టీ సభ్యుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు పి. మహేంద్ర అధ్యక్షతన బైరాగి పట్టెడ లోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ శిక్షణా తరగతులకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక, కష్టజీవుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఆవశ్యమని అన్నారు. కార్మికుల పనిగంటలు తగ్గింపు కోసం అనేక పోరాటాలు చేయడానికి కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక ఉపయోగ పడిందన్నారు 1925 డిసెంబర్ 26వ తేదీన కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్ లో ఆవిర్భవించిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రధాన ఎజెండా బ్రిటీష్ పాలకులు భారత దేశాన్ని వదిలి పోవాలని, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం నినాద మిచ్చి పోరాడిందన్నారు . దేశం లో అనేక రాజకీయ పార్టీలు పుట్టుకొస్తున్నాయి అధికారం లేకపోతే కనుమరుగవుతున్నాయి అన్నారు. ప్రాంతీయ పార్టీలు అన్నీ కేవలం అధికారం కోసం పుట్టినవే... ప్రజల కోసం నిరంతరం రాజీలేని పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం, కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు కోసం కార్మిక సంఘాల ను ఐక్య పరచి పోరాడేది సిపిఐ అని స్పష్టం చేశారు. ఎస్వీ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కె వి రమణ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రతి పార్టీ సభ్యులు సైద్ధాంతికంగా రాజకీయంగా ఎదగాలని అందుకు అవసరమైన చైతన్యం కలిగి ఉండాలని, అలాంటి చైతన్యం కావాలంటే మార్క్సిజం ను అధ్యయనం చేయాలని సూచించారు. ఈ శిక్షణా తరగతులు ప్రారంభానికి ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య పార్టీ ఉద్యమ గీతాలను ఆలపించారు. ఈ శిక్షణా తరగతులు లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె రాధాకృష్ణ, జె విశ్వనాథ్, శాఖ కార్యదర్శిలు పి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభం

- **సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్**
- **ఆపదలో ఉన్న మహిళలకు అండగా ఉచిత ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, డిసెంబర్ 02:** సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించవచ్చునని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ ప్రాంగణం నందు సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి , రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్ళూరుపేట ఎంఎల్ఏ లు ఆరణి శ్రీనివాసులు, నెలవల విజయశ్రీ, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిఆర్ఓ నరసింహులు, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సఖి వన్ స్టాప్ సెంటర్ ను తిరుపతి గవర్నమెంట్ మెటర్నరీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిందని, ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా సరే వన్ స్టాప్ సెంటర్ ని ఆశ్రయించవచ్చన్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, లీగల్లేడు, పోలీసు సహాయము, వైద్య సహాయము, షెల్టర్ కూడా ఇవ్వబడుతుందన్నారు.

# జిల్లాలో అగ్రగామిగా నిలిచిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల



- **విద్యా కమిషనర్ ఉత్తర్వుల మేరకు అకాడమిక్ ఆడిట్ బృందం తనిఖీ**

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), జగిత్యాల, తేదీ 2- 12-25 నాడు కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల మేరకు అకాడమిక్ ఆడిట్ బృందం తనిఖీల్లో భాగంగా హుజరాబాద్ కళాశాల ప్రిన్సిపల్ డా. పి. ఇందిరా దేవి, డా. శ్రీనివాస్ అకాడమిక్ ఆడిటర్ సలహాదారులుగా కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాలను సంయుక్తంగా సూక్ష్మంగా పరిశీలించారు. వివిధ విభాగాల అధ్యాపకులు ఆయా రంగాల్లో విద్యార్థులు సాధించిన విజయాలను అంశాల వారిగా సమర్పించారు. తదనంతరం ముగింపు సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాలలోని వసతులు, వనరులు పై సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలోని వివిధ విభాగాలు సమన్వయంతో పని చేసినప్పుడు కళాశాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ, ఇన్చార్జి ప్రిన్సిపల్ డా. ప్రమోద్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా. వాసవి, అకాడమిక్ కోఆర్డినేటర్ రామచంద్రం, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. సంగీత రాణి, రహీం, డా. శ్రీలత, నీరజ, డా. సుజాత, మల్లికార్జున్, డా. జమున ఇతర అధ్యాపక అధ్యాప కేతర బృందం పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
3 డిసెంబర్ 2025


# అక్రమ ఆయుధాలతో హత్యాయత్నం





- బీహార్ నుంచి ఆయుధాలు కొనుగోలు, వ్యాపారి పై హత్యకు ప్రయత్నం , పోలీసులకు చిక్కిన నిందితుడు
- నిందితుల నుండి ఒక పిస్తోల్, ఒక తపాంచ, రెండు మ్యాగ్జిన్లు స్వాధీనం.

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 02 :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నితికా పంత్ నిందితున్ని పట్టుకోవడంలో కృషిచేసిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అక్రమ ఆయుధాలు కొనుగోలు చేసి, బెదిరింపు లేఖలు రాసి హత్యాయత్నం చేసిన నిందితుని అరెస్టు చేసి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ ,కౌటాల పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో వివరాలు వెల్లడించారు. తేదీ 18.10.2025 రోజున కౌటాల మండలం కు చెందిన ఒక భాదితుడు, ఎవరో గుర్తు తెలియని వ్యక్తి జూన్ నెల 12 వ తారీకు న తనయొక్క ఫెర్టిలైజర్ షాప్ షెట్టర్ కు, 50 లక్షల రూపాయలు చంద్రపూర్, మహారాష్ట బస్ స్టాండు కి వచ్చి,సాయంత్రం కల్లా ఇవ్వాలని, లేనిచో మరియు ఇట్టి విషయాన్ని పోలీసు వారికి గాని ప్రెస్ వారికి గాని తెలిపిన చో,భాధితున్ని లేదా అతని కుటుంబ సభ్యులను తుపాకి తో కాల్చి చంపుతామని లేఖ రాసి పెట్టినాడు అని, తేదీ 26.09.2025 రోజున ఫోన్ చేసి డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని బెదిరించినాడని మరియు తేదీ 15.10.2025 రోజున భాదితుని తమ్ముడు బైకు పై తన ఇంటికి వెళ్తుండగా, మార్గ మద్యలో లైటు ఫోకస్ మొఖం పై కొట్టి, ఆపడానికి ప్రయత్నించగా, ఆపకుండా వెళ్ళడం తో, పెద్దగా.శబ్దం.చేసి చంపడానికి ప్రయత్నించినాడని దరఖాస్తు ఇవ్వగా దాని మీద కేసు నమోదు చేసి,దర్యాప్తు చేపట్టి, నేరస్తుడు అయిన కుర్బంకర్ అజయ్, తండ్రి:బందు, వయస్సు: 31 సంవత్సరాలు, R/o కౌటి-సాండ్గావ్న ఈరోజు ఉదయం ముత్తమ్పేట క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న కౌటాల పోలీసులు అరెస్ట్ చేసి, నిందితుని వద్ద నుండి ఒక పిస్తోల్, ఒక తపంచా (దేశి కట్ట), రెండు మ్యాగజిన్ లు, 15 చిన్న బుల్లెట్ లు ( పిస్టోల్ కి చెందినవి), ఒక పెద్ద బుల్లెట్ (తపంచా కి చెందినది), మరియు ఐదు ఖాళీ కోకలు, సెల్ ఫోన్ ఒక బైకు మరియు ఇతర వస్తువులు స్వాదిన పర్చుకొనయినది. నేరస్థుడు నేరం చేసిన విధానం నేరస్తుడు అయిన కుర్బంకర్ అజయ్, తండ్రి:బందు, వయస్సు: 31 సంవత్సరాలు, R/o కౌటి-సాండ్గావ్ అను అతను సులువుగా తక్కువ సమయం లో , ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యం తో హిందీ సినిమాలు చూసి ప్రేరణ పొంది బాగా డబ్బున్న వారిని బెదిరించి, భయపెట్టి అవసరమైతే చంపి అయినా.ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించుకుని తేదీ 11/12.06.2025 రోజున రాత్రి సమయం నందు బెదిరింపు లేఖలు రాసి, 50 లక్షలు ఇవ్వాలని లేనిచో బాధితుడిని మరియు అతని కుటుంబ సభ్యులను చంపుతామని రెండు లెటర్లు రాసి భాదితుడి యొక్క ఫెర్టిలైజర్ షాప్ షెట్టర్ కు పెట్టినాడు.కానీ బాధితుడు స్పందించకపోవడంతో యూట్యూబ్ నందు పిస్టోలు, తపంచా లాంటి మారణాయుధాలు బీహార్ లో దొరుకుతాయని తెలుసుకుని అక్కడికి జులై చివరి వారంలో వెళ్లి ఆగస్టు మొదటి వారం వరకు అక్కడే ఉండి బాబు సాహెబ్ కుమార్ అనే వ్యక్తి దగ్గర నుంచి రూపాయలు 55,000 చెల్లించి ఒక పిస్టోలు, రెండు మ్యాగజైన్లు దీనికి సంబంధించిన 20 బుల్లెట్లు మరియు ఒక తపంచ, దీనికి సంబంధించిన ఒక బుల్లెట్ కొనుగోలు చేసి అక్కడే షూటింగ్ నేర్చుకొని మూడు బుల్లెట్లు అక్కడే ప్రాక్టీస్ లో ఫైర్ చేసి అట్టి ఖాళీ కోకలను తీసుకుని తన ఇంటికి వచ్చినాడు. ప్రాణహిత నది ఒడ్డున ఒక బుల్లెట్ గాలి లోకి ఫైర్ చేసి ప్రాక్టీస్ చేసినాడు. తిరిగి తేది 26.9 2025 రోజున కాగజ్నగర్ నుండి మహారాష్ట్రకు వెళ్ళు ట్రైన్ లో ఎక్కి అందులో ఒక గుర్తు తెలియని వ్యక్తి యొక్క ఫోన్ తీసుకొని బాధితునికి ఫోన్ చేసి డబ్బులు చెల్లించని యడల చంపేస్తామని బెదిరించినాడు అయినా బాధితుడు స్పందించకపోవడంతో తేదీ 15.10.2025 రోజున అందాజ రాత్రి 0700 గంటలకు బాధితుని తమ్ముడిని చంపాలని ఉద్దేశంతో పిస్టోల్లో రెండు బుల్లెట్లు నింపుకొని మార్గమధ్యలో వేచి చూసి భాదితుని తమ్ముడు రాగానే అతని ముఖము పైన లైట్ ఫోకస్ పెట్టి అతను అని గ్రహించి ఒక బుల్లెట్ ఫైర్ చేసినాడు కానీ అది గురి తప్పడంతో అక్కడి నుండి పారిపోయినాడు మల్లీ ఈరోజు అనగా తేదీ 02.12.2025 రోజున బాధితుడు లేదా అతని కుటుంబ సభ్యులు వారి ఫెర్టిలైజర్ షాపుకు ఉదయం వస్తారని తెలుసుకొని ఎలాగైనా కాల్చి చంపాలని ఉద్దేశంతో పిస్టోలు మరియు మూడు బుల్లెట్లు తీసుకొని బైకుపై వెళ్తుండగా మార్గమధ్యలో ఎన్నికల సందర్భంగా వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు పట్టుబడి తన నేరాన్ని ఒప్పుదల చేసినాడు.ఇట్టి కేసు దర్యాప్తు ను కాగజ్నగర్ డిఎస్పి వహిదుద్దీన్.ఆద్వర్యం లో చేపట్టడం జరిగినది. ఇట్టి దర్యాప్తు కు కృషి చేసిన కౌటాల సీఐ బి.సంతోష్ కుమార్, కౌటాల ఎస్.ఐ డి. చంద్రశేఖర్, కాగజనగర్ రూరల్ ఎస్.ఐ సందీప్, పోలీస్ సిబ్బంది రమేష్, సాయిరాజ్, దుర్గ ప్రసాద్, దీపక్ లను ఎస్పి నితిక పంత్. అభినందించినారు

# అసలైన దోషిని వదిలేసి వైసీపీ నేతలపై కక్ష సాధింపా!



- కూటమి నేతలకు నిజాయితీ ఉంటే విదేశాల్లో దాక్కున్న నిందితుడిని రప్పించి అరెస్టు చేయించాలి-పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి
- జయచంద్రారెడ్డి అసలు సూత్రధారంటూ సాక్షాత్తు టీడీపీ వాళ్లే సోషల్ మీడియాలో పోస్టులు.. నిస్సార్ అహ్మద్

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: తంబళ్లపల్లె కోర్టు వద్దకు విచ్చేసిన బీసీ నేత, మాజీ మంత్రి జోగి బ్రదర్స్ జోగి రమేష్, జోగి రాములను కలవడానికి స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వచ్చారు. వీరితో పాటు పెద్ద ఎత్తున బీసీ నేతలు, నాయకులు, వైసీపీ శ్రేణులు తరలివచ్చారు. మీకు అండగా మేమున్నామంటూ భరోసా కల్పించారు. తంబళ్లపల్లి కోర్ట్ ప్రాంతం నినాదాలతో దద్దరిల్లింది. ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఎలాంటి సంబంధం లేకున్నా కూడా కూటమినేతలు కక్ష సాధింపుకు పాల్పడుతూ లేని కేసును వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రాము లపై బనాయించారు. ఈ నకిలీ మద్యం తయారీ వ్యవహారంపై అసలు దోషి టీడీపీ తంబళ్లపల్లి ఇంచార్జ్ నేత దాసరపల్లి జయచంద్రారెడ్డిని వదిలిపెట్టి చేయని నేరాన్ని అన్నదమ్ములపై మోపి కూటమి నేతలు అరెస్ట్ చేయించారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం తంబళ్లపల్లి కోర్టుకు జోగి రమేష్, జోగి రాములను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ కోర్టులో హాజరు పరిచారు. తంబళ్లపల్లి కోర్టు వీరికి 14 రోజులు రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చింది. మళ్లీ వీళ్లను భారీ భద్రత నడుమ నెల్లూరు జైలుకు తరలించారు. ములకలచెరువు కల్తీ మద్యం కేసులో జోగి బ్రదర్స్ ను ఎక్సైజ్ శాఖ పోలీసులు 32, 33 నిందితులుగా చేర్చారు. ఈ సందర్భంగా న్యాయస్థానం వెలుపల తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ మీడియాతో మాట్లాడారు. ములకలచెరువు నకిలీ మద్యం కేసులో తంబళ్లపల్లి టీడీపీ నేత దాసరపల్లి జయచంద్రారెడ్డి ని వదిలిపెట్టి మాజీ మంత్రి, బీసీ నేత జోగి రమేష్ ను మరియు ఆయన తమ్ముడిని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. సీబీఐ ద్వారా దర్యాప్తు చేయిస్తే అసలు దోషులు బయటకు వస్తారని కానీ కూటమి నేతలు అసలు దోషి దాసరపల్లి జయచంద్రారెడ్డిని దాచిపెట్టి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కక్ష సాధింపు ధోరణికి పాల్పడుతున్నారని అసలు జోగి రమేష్ కు తంబళ్లపల్లి నియోజకవర్గానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. అసలు ఆయనకు తంబళ్లపల్లిలో ఏమి సంబంధం ఉందని ద్వారకానాథ్ రెడ్డి ఫైర్ అయ్యారు. అసలు దోషి జయచంద్రారెడ్డి ని ఇంత వరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆయనను అరెస్టు చేయకపోవడంలో మీకున్న మైత్రి బంధాన్ని తెలియజేయాలని సూటిగా ప్రశ్నించారు. నకిలీ మద్యం కేసులో అసలైన దోషి జయచంద్రారెడ్డిని వదిలేసి మాజీ మంత్రి, బీసీ వైసీపీ నేత జోగి రమేష్, జోగి రాము లను అరెస్ట్ చేయడం రాజకీయ కుట్రలో భాగమేనని మదనపల్లె వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నేత దాసరపల్లి జయచంద్రారెడ్డి ని ఇప్పటి వరకు అరెస్ట్ చేయకపోవడంలో వున్న మతలబు లేంటని ప్రశ్నించారు. జయచంద్రారెడ్డి అసలు సూత్రధారంటూ సాక్షాత్తు టీడీపీ వాళ్లే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని నిస్సార్ అహ్మద్ ఆరోపించారు. సిఎం చంద్రబాబునాయుడు కు వ్యతిరేకంగా మాట్లాడారనే అక్కసుతో జోగి రమేష్ ను అక్రమ కేసులో ఇరికించి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. జోగి రమేష్, జోగి రాము పైన కుట్ర పూరితంగా కేసులు నమోదు చేసారని సిట్ దర్యాప్తు వద్దని సీబీఐ తో దర్యాప్తు చేయించి నిజాన్ని నిగ్గు తేల్చటానికి కూటమి ప్రభుత్వం సిద్ధం కావాలని నిస్సార్ అహ్మద్ సూచించారు. కోర్టులు, దర్యాప్తు సంస్థలపై మాకు అపార నమ్మకముందని సీబీఐ ద్వారా విచారణ చేపట్టి అసలు దోషులను రప్పించాలని సీబీఐ ద్వారా ఎంక్వైరీ చేయిస్తే సప్త సముద్రాలు దాటి ఉన్న అసలైన దోషులు భారత్ కు రప్పించవచ్చుని ఆయన పేర్కొన్నారు. పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి మండిపడుతూ కేవలం మూడు సంవత్సరాలు కళ్ళు తెరిసి మూస్తే అయిపోతుందని తర్వాత అధికారంలోకి వచ్చేది వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మా పార్టీ నేతలపై కక్ష సాధింపుకు పాల్పడి ఏ నేరాలు చేయకున్నా అక్రమ నేరాలు మోపి అరెస్టు చేయించిన వారిని వదిలిపెట్టమని కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులను కూడా వదలమని వైయస్ జగన్ చెప్పినట్టు సప్త సముద్రాలు అవతల ఉన్న తప్పకుండా రప్పిస్తామని వైసీపీ వాళ్లను ఏడిపించిన ప్రతి ఒక్కరికి శిక్షలు తప్పవని మూడు సంవత్సరాలు ఆడింది ఆట పాడింది పాటగా సాగాలని ద్వారకానాథ్ రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి తనయుడు పెద్దిరెడ్డి అభినయ్ రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఆముదాల మధుసూదన్ రెడ్డి తో పాటు మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో బీసీ నాయకులు, వైసీపీ శ్రేణులు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎస్ఆర్ పురం మండలం డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన మురళి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఎస్ఆర్ పురం మండల అభివృద్ధికి సహకరిస్తానని గ్రామ సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో మురళి అన్నారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలం కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా మురళి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి సీనియర్ సహాయకులుగా పనిచేస్తూ ప్రమోషన్ మీద ఎస్ఆర్ పురం మండలం గ్రామ సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. మండలంలోని నాయకులు అధికారులను సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆయనకు పలువురు నాయకులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## బాస్ కేంద్ర కమిటీ సభ్యులు కేవీ రమణకు అరుదైన గౌరవం..

**"పాపాఘ్ని నది" మరియు "పి.టి.యం చెరువు" లపై పద్య కవిత్వం ఆలాపన..**



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 02 :** అన్నమయ్య జిల్లా :-: అనంతపురం పట్టణంలో అమెరికా "డల్లాస్ ఏరియా రాయలసీమ అసోసియేషన్" వారి సౌజన్యంతో రాయలసీమ సాంస్కృతి వేదిక మరియు వేమన అధ్యయన కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహకులు డాక్టర్ అప్పిరెడ్డి హరినాథరెడ్డి సారథ్యంలో సోమవారం రాయలసీమ మహాకవి సమ్మేళనం - 2025 కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని పెద్ద తిప్ప సముద్రం మండల కేంద్రానికి చెందిన బాస్ కేంద్ర కమిటీ సభ్యులు కేవీ రమణ పాల్గొని గేయాన్ని వినిపించి అందరిని ఉత్సాహపరిచారు. "పాపాఘ్ని నది" మరియు "పి.టి.యం చెరువు" లపై పద్య కవిత్వం ఆలపించారు. ఆయన పద్యాన్ని ఆలకించిన ప్రతి ఒక్కరు చప్పట్లతో మారుమోగించారు. ఈ సందర్భంగా ఆయనకు డాక్టర్ అప్పి రెడ్డి హరినాథ్ రెడ్డి చేతుల మీదగా ప్రశంసాపత్రం తో పాటు జ్ఞాపికతో సత్కరించి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

## కొండగట్టు వద్ద గల దొంగలమర్రి చెక్‌పోస్ట్‌ను తనిఖీ

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్**



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు) :** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా బార్డర్ వద్ద ఏర్పాటు చేసిన దొంగల మర్రి చెక్‌పోస్ట్ ను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తునామని, నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్‌ను కఠినంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు."ఓటర్లను ప్రలోభ పెట్టే ఏ చర్యలకు కూడా ఎవరూ పాల్పడవద్దు అని ఎన్నికలకు సంబంధించి అక్రమంగా నగదు, మద్యం లేదా వస్తువులు తరలిస్తే, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు . సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని అత్యవసర అవసరాలకు నగదు తీసుకెళ్తే తగిన బిల్లులు, పత్రాలు వెంట ఉంచుకోవాలి" అని ఎస్పీ సూచించారు. చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా, పకడ్బందీగా తనిఖీ చేయాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంట మల్యాల సీఐ నీలం రవి, ఎస్ఐ సందీప్ మరియు చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# అమరావతి విషయంలో రైతులను నట్టేట ముంచే విధంగా నిర్ణయాలు..


తప్పుడు రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని తప్పు దోవ పట్టించడంలో ఆయనకు ఆయనే సాటి..!



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 02 :** అన్నమయ్య జిల్లా :-: కూటమి ప్రభుత్వంపై వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని మరో సారి కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తప్పుడు రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు గతంలో ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను మంత్రులుగా ప్రమాణం చేయించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. మనుషులను ప్రలోభాలకు గురి చేయడంలో చంద్రబాబుకు సరితూగే వ్యక్తి ఎవరు లేరని విమర్శించారు. కొనుగోలుదారులను సిద్ధం చేసి, బయానాలు ఇప్పించి, నేతలను రాజీనామా చేయించేందుకు ఒత్తిడి తెస్తారని ఆరోపించారు. రాజీనామా చేసిన వారిని ఆమోదించమని సంబంధిత పార్టీలు అడగాలని కానీ ఇక్కడ పరిస్థితి రివర్స్‌గా ఉందని అన్నారు. మా పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాలు కూడా చంద్రబాబు రాజకీయ అనైతిక క్రీడలో భాగమేనని పేర్ని నాని ఆరోపించారు. చంద్రబాబు చట్టాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో ఆరోగ్య కారణాలతో బెయిల్‌పై వచ్చారని, కానీ వెంటనే 18 గంటల ర్యాలీ నిర్వహించి, అప్పటి నుంచి ఆస్పత్రికి కూడా వెళ్లలేదని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలకిచ్చిన హామీల అమలకు ఉపయోగించకుండా, వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టేందుకే ఉపయోగిస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. అమరావతి అంశంపై కూడా ఆయన చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. అమరావతి విషయంలో రైతులను నట్టేట ముంచే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. గతంలో జగన్ శాసన రాజధాని ఇదేనని స్పష్టంగా చెప్పారు. కానీ చంద్రబాబు మాత్రం అమరావతి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు..

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు

అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 2 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ నగర్ వాసులు టి.ప్రవళిక గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 2,50000 ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) లోక్ మంజూరు చేయించారు మరియు నిజాంపేట్ వాసులు పి. కీర్తి కి 20000/- సీఎంర్ఫ్ చెక్ మంజూరు చేయించారు ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ సిద్దనోల సంజీవ రెడ్డి, లక్ష్మణ్ అజాం తదితరులు పాల్గొన్నారు

# షాపూర్ నగర్ పోచమ్మ-ఎల్లమ్మ ఆలయంలో...

అయ్యప్ప బిక్షలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి, సత్యనారాయణ



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 2 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి
షాపూర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ ఎల్లమ్మ తల్లి దేవాలయం లో అయ్యప్ప స్వామి బిక్షలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు సత్యనారాయణ

# అంతర్ రాష్ట్ర నిందితురాలు అరెస్టు

- దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితురాలు అరెస్టు
- 15 లక్షల విలువ గల బంగారు ఆభరణాలు స్వాధీనం
- అరెస్టు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా క్రైమ్ ప్రతినిధి :**దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితురాలు అరెస్టు చేసినట్లు బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అన్నారు. ఇటీవల బాపట్ల జిల్లాలో పలుచోట్ల బస్టాండ్‌లలో దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితురాలిని బాపట్ల జిల్లా ఇంకొల్లు పోలీసులు అరెస్టు చేసి, ఆమె నుండి 15 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

## ముద్దాయి వివరాలు (అంతర్రాష్ట్ర నేరస్థురాలు):

కర్రేదుల ఏ కారేదుల ఏ కావలి లలిత ఏ లిల్లీ ఏ లల్లి ఏ గంటికోట పద్మ ఏ గండికోట పద్మ, W/o రవి, వయస్సు 41 సంవత్సరాలు, వైకుంటపురం , కావలి టౌన్, ఎస్.పీ.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా. కేసులను చేదించిన విధానం, నిందితురాలి అరెస్ట్: ఇటీవల కాలంలో జిల్లాలోని బస్టాండ్‌లలో మహిళా ప్రయాణికులను దృష్టి మరల్చి, వారి లగేజీలలో దాచుకున్న పర్సులు, బంగారు ఆభరణాలను దొంగిలించే కేసులు ఎక్కువ అవ్వడంతో వాటిని ఛేదించేందుకు బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎమ్.డి. మోయిన్ పర్యవేక్షణలో, ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య, ఇంకొల్లు ఎస్ఐ జి. సురేష్, పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీరు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, సీసీ కెమెరాల సమాచారం ఆధారంగా జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితురాలిని ది:02.12.2025 న ఉదయం 11.00 గంటలకు ఇంకొల్లు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చాకచక్యంగా అరెస్టు చేశారు. ఆమెను విచారించగా బాపట్ల జిల్లాలోని ఇంకొల్లు, అద్దంకి, పల్నాడు జిల్లాలోని నరసరావుపేట 1 టౌన్, కాకినాడ జిల్లాలోని తుని పోలీస్ స్టేషన్ ల పరిదిలలో ఇటీవల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించింది. మెత్తం 5 కేసులలో 15 లక్షల విలువ గల 136 గ్రాముల బంగారు ఆభరణాలను ఆమె నుండి స్వాదినం చేసుకోవడం జరిగింది.

## నిందితురాలు నేరం చేయు విధానం:

నిందితురాలు పగటిపూట బస్టాండ్లు, ఇతర రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రధాన కూడళ్ళు మరియు వ్యాపార సముదాయాలలో, మహిళల వద్ద ఉన్న సంచులను గమనిస్తూ ఉంటుంది. పర్సులు, సంచులలో విలువైన వస్తువులను దాచుకున్న వారిని లక్ష్యంగా చేసుకొని వారి దృష్టి మరల్చి చాకచక్యంగా వాటిని దొంగిలించి ఎవరికి అనుమానం రాకుండా ప్రశాంతంగా ఆ ప్రదేశం నుండి బయటకు వస్తుంది.

## నిందితురాలి నేర చరిత్ర:

నిందితురాలిపై ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో బ్యాగ్ లిఫ్టింగ్ కేసులు ఉన్నాయి. గుంటూరు, కృష్ణ, విజయవాడ సిటీ, పశ్చిమ గోదావరి, ఎస్.పీ.ఎస్.ఆర్ నెల్లూరు, కర్నూలు, తిరుపతి, ప్రకాశం, YSR కడప ఇతర పలు జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో నేరాలకు పాల్పడింది. చివరిసారిగా 2020 సంవత్సరంలో వరంగల్ పోలీసులు అరెస్ట్ చెయ్యడం జరిగింది. ఈమె పై గతంలో 17 కేసులున్నాయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 14, తెలంగాణ రాష్ట్రంలో 3 కేసులున్నాయి.

## ప్రశంసలు:

బ్యాగ్ లిఫ్టింగ్ కేసులను సమర్ధవంతంగా చేదించి ముద్దాయిని అరెస్ట్ చేసి, దొంగిలించిన 15 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాదీనం చెయ్యడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇంకొల్లు సిఐ వై.వి.రమణయ్య, ఎస్ఐ జి.సురేష్, హెడ్ కానిస్టేబుల్ లు బి.అచ్చయ్య, జి.ప్రసాద్, కానిస్టేబుల్ లు సి.హెచ్ రత్నరాజు, ఎ. రామి రెడ్డి, బి. బాలచంద్ర, మహిళా కానిస్టేబుల్ ఆర్. నాగలక్ష్మి లను బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు.

ఈ సమావేశంలో చీరాల డీఎస్పీ ఎమ్.డి. మోయిన్, ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య, ఇంకొల్లు ఎస్ఐ జి. సురేష్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాన్న గారి ఆరోగ్యం ఎలా వుంది..!



- అక్రమ కేసులు ఎంతో కాలం నిలబడవు
- అండగా వుంటా.. ధైర్యంగా ఎదుర్కొందాం
- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ధైర్యం చెప్పిన వైఎస్ జగన్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** 'నాన్న గారి ఆరోగ్యం ఎలా ఉంది మోహిత్.. ఈ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులు ఎంతో కాలం నిలబడవు.. అన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొందాం.. మంచి రోజులు వస్తాయ్.. మీకు అండగా నేనున్నాను.. ఎవ్వరు అధైర్యపడవద్దు..' అంటూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెవిరెడ్డి ఆరోగ్యం పట్ల ఆరా తీశారు. చంద్రగిరి అసెంబ్లీ నియోజక వర్గం సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలో వైఎస్ జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ మేరకు ఆయన మోహిత్‌ను ఆప్యాయంగా పలుకరించి మద్యం అక్రమ కేసులో అన్యాయంగా అరెస్టు చేసిన తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. తన తండ్రి ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు సూచించిన జగన్ ఏ అవసరం వచ్చినా తనను కలవాలని మోహిత్‌కు ధైర్యం చెప్పారు.

# మా పార్టీ కార్యకర్తల జోలికొస్తే ఎవరిని వదిలిపెట్టం



- రెండు వేల మందితో కాదు అయిదు వేల మందితో వస్తాం.
- ఎన్ని కేసులైన పెట్టుకోండి.. మాజీ డిప్యూటీ సీఎం

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 02 :** అన్నమయ్య జిల్లా :-: కడప నగరంలోని శివప్రియ కళ్యాణ మండపం నందు కడప నియోజకవర్గం జోన్, డివిజన్ కమిటీల అవగాహన సమావేశం నిర్వహణ కార్యక్రమం సజావుగా సాగింది. ఈ సందర్భంగా పలువురు వైసీపీ ముఖ్య నేతలు మాట్లాడారు. జోన్ డివిజన్ కమిటీ నియామక అవగాహనా కార్యక్రమం వేదికగా కడప ఎమ్మెల్యేపై మాజీ డిప్యూటీ సీఎం ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి చేసిన వాఖ్యలపై పెద్ద దుమారమే రేగింది. మరో మారు ఘాటుగా సమాధానం చెప్తున్నామని మా పార్టీ కార్యకర్తల జోలికొస్తే ఎవరిని వదిలిపెట్టమని మరో మారు చెబుతున్నామని రెండు వేల మందితో కాదు అయిదు వేల మందితో వస్తామని ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండని తగ్గేదే లేదంటూ అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తే మా తడాఖా చూపిస్తామని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కడప కార్పొరేషన్ 50 కి 50 స్థానాలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీవేనన్నారు. అధికారం శాశ్వతం కాదు. అధికారులు శాశ్వతం కాదు. ఏ అధికారయితే ఇబ్బంది పెడతారో డిజిటల్ బుక్ లో నమోదు చేస్తామని వైసీపీ శ్రేణులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నేతలు జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా పరిశీలకులు సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఇంఛార్జ్ మేయర్ ముంతాజ్ బేగం, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజేషన్ ఆక్టివ్ సెక్రటరీ వజ్రా భాస్కర్ రెడ్డి, ఎస్ఈసీ సభ్యులు మాసిమా బాబు, యానాదయ్య, డాక్టర్ సోహెల్ అహ్మద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాకా సురేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్, జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బీహెచ్ ఇలియాస్, ఐస్ క్రీం రవి, నాగ మల్లారెడ్డి, రాష్ట్రస్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా మరియు అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.